PRGI Reg No -“APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 50, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శుక్రవారం - 10 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## ‘యుద్ధం ఆగదు.. లెబనాన్‌పై దాడులు కొనసాగుతాయి



●అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రపంచవ్యాప్తంగా ఆశలు చిగురిస్తున్న తరుణంలో..ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఒక కీలక ప్రకటన చేశారు.

అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రపంచవ్యాప్తంగా ఆశలు చిగురిస్తున్న తరుణంలో..ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఒక కీలక ప్రకటన చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న మిగతా 2లో

## ప్రపంచశాంతికి గొప్పరోజు.. పశ్చిమాసియాలో సువర్ణోధ్యాయం



●ఇరాన్ పై రెండువారాలపాటు కాల్పుల విరమణకు ఒప్పుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు.

●ప్రపంచశాంతికి ఇది గొప్పరోజని మీడియా సమావేశంలో తెలిపారు.

ఇరాన్ పై రెండువారాలపాటు కాల్పుల విరమణకు ఒప్పుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు. ప్రపంచశాంతికి మిగతా 2లో

## మొదటి సారి ఎమ్మెల్యే అయిన తర్వాత బీపీ, రెండోసారి ఎమ్మెల్యే అయిన తర్వాత షుగర్ వచ్చాయి



❊మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తాను ఎదుర్కొన్న ఆరోగ్య సవాళ్లు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు

❊పదవీకాలం పూర్తి చేసుకున్న వైసీపీ సర్పంచ్‌లను నగరిలోని తన నివాసంలో ఆమె సన్మానించారు

❊ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు..

మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తాను ఎదుర్కొన్న ఆరోగ్య సవాళ్లు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

★ఏపీలో ఈ-బస్సులు... సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

★రాష్ట్రంలో రహదారుల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగం పై సమీక్షలో చర్చ

★హాజరైన మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం తదితర ఉన్నతాధికారులు

★రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్ల పైచిలుకు రహదారులు నిర్వహణ పటిష్టంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు.

★వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలని సూచించిన సీఎం

★మెరుగైన రహదారుల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాలని పేర్కొన్న ముఖ్యమంత్రిఅతి తక్కువ వ్యయానికే ప్రజా రవాణా జరిగేలా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేవాలని ఆదేశించిన సీఎం


**రహదారుల పటిష్ఠ నిర్వహణపై సీఎం దృష్టి**

**గోదావరి పుష్కరాలకు ప్రత్యేక కార్యాచరణ**

**పోర్టుల అనుసంధానమే లక్ష్యం**

**ఆర్థిక ప్రగతికి జాతీయ రహదారుల కీలకం**

**తక్కువ వ్యయంతో ఈవీ బస్సులు**



రాష్ట్రంలో కేవలం ప్రయాణ సౌకర్యాల కోసమే కాకుండా, విస్తృతమైన ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పోర్టులను దేశంలోని మిగతా 2లో

### అమరావతిలో రూ.2,534 కోట్లతో
## కేంద్రం భారీ నిర్మాణాలు

నిర్మాణాల కోసం భారీగా భూమి కేటాయింపు
ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది.
రూ.2,534 కోట్లతో అమరావతిలో కేంద్రం భారీ నిర్మాణాలను చేపట్టనుంది.
అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది.
అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం కోసం రూ.1,299.08 కోట్లు, నివాస సముదాయాలఏర్పాటు కోసం
రూ.1,234.91 కోట్లతో కూడిన పీఐబీ మెమోరాండం సిద్ధమైంది.




ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.2,534 కోట్లతో అమరావతిలో కేంద్రం భారీ నిర్మాణాలను చేపట్టనుంది. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం కోసం రూ.1,299.08 కోట్లు, నివాస సముదాయాలఏర్పాటు కోసం రూ.1,234.91 కోట్లతో కూడిన పీఐబీ మెమోరాండం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలంటే కేబినెట్ సెక్రటేరియట్ వద్ద పెండింగ్‌లో ఉన్న మిగతా 2లో

## బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు విష నాగులు: ఖర్గే



కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మరో వివాదానికి తెర తీశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు విష నాగులని, వాటిని చంపేయాలని పిలుపునిచ్చారు.
ఈ వ్యాఖ్యలపై మండిపడిన బీజేపీ నేతలు ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మరో వివాదానికి తెర తీశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు విష నాగులని, వాటిని చంపేయాలని పిలుపునిచ్చారు. మిగతా 2లో

### అభ్యంతరకర వ్యాఖ్యలను
## హర్షించే రోజులకు కాలం చెల్లింది

**సరైన పద్ధతిలో ఉందాం: కూటమి శ్రేణులకు పవన్ దిశానిర్దేశం**

●రాజకీయాల్లో విమర్శలు ఎదురైనప్పుడు సహనం కోల్పోకుండా, ప్రజాస్వామ్య పంథాలోనే సమాధానం చెప్పాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపుని-చ్చారు.

●దాడులు చేయడం పరిష్కారం కాదని, అవసరమైతే న్యాయస్థానాల ద్వారా పోరాటం చేయాలని కూటమి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.



రాజకీయాల్లో విమర్శలు ఎదురైనప్పుడు సహనం కోల్పోకుండా, ప్రజాస్వామ్య పంథాలోనే సమాధానం చెప్పాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.దాడులు చేయడం పరిష్కారం కాదని, మిగతా 2లో

### కష్టపడిన వారిని గుర్తించాలనేది
## తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం

**ఇలా చేస్తే ఉపేక్షించేది లేదు.**

●పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

●ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేశ్ బుధవారం టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

●పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బుధవారం టీడీ పీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## రూ.185 కోట్లతో విజయవాడ స్టేడియం అభివృద్ధి



❖ఆంధ్రప్రదేశ్‌లో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణా, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

❖క్రీడల వికాసానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు యువనేత, మంత్రి నారా లోకేశ్ ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు.

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణా, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడల వికాసానికి మిగతా 2లో

### వచ్చే ఏడాది నా పాదయాత్ర...
## చంద్రబాబుకు సినిమా చూపిస్తాం

➤కూటమి ప్రభుత్వం “దోచుకో.. పంచుకో.. తినుకో..” అనే సిద్ధాంతంతో పాలిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

➤తాడేపల్లిగూడెం నియోజకవర్గ పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన చంద్రబాబు పాలనా తీరును ఎండగట్టారు.

➤వచ్చే ఏడాది తాను పాదయాత్ర ప్రారంభిస్తానని, అప్పటి నుంచి చంద్రబాబుకు ప్రతిరోజూ సినిమా చూపిస్తామని జగన్ హెచ్చరించారు.

➤గత ప్రభుత్వంలో తాము చేసిన అప్పుల్లో మెజారిటీ వాటా (రూ. 2.73 లక్షల కోట్లు) నేరుగా డీబీటీ ద్వారా ప్రజల ఖాతాల్లోకి చేరిందని తెలిపారు.

➤చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని... ఈ నిధులన్నీ ఎవరి జేబుల్లోకి వెళ తున్నాయని ఆయన ప్రశ్నించారు.

➤ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు చెత్తబుట్టలోకి వెళ్లాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు.

**రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడమే చంద్రబాబు లక్ష్యం: జగన్**

**ప్రజల పక్షాన పోరాటాన్ని ఉద్ధృతం చేస్తాం**


**“దోచుకో.. పంచుకో.. తినుకో..”**

**ఆంధ్రజ్యోతి రాధాకృష్ణవి దుర్మార్గపు మాటలు**



కూటమి ప్రభుత్వం “దోచుకో.. పంచుకో.. తినుకో..” అనే సిద్ధాంతం తో పాలిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమ ర్శలు గుప్పించారు. తాడేపల్లి గూడెం నియోజ కవర్గ పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన చంద్ర బాబు పాల నా తీరును ఎండ గట్టారు. వచ్చే ఏడాది తాను పాదయాత్ర ప్రారంభిస్తానని, అప్పటి నుంచి చంద్రబాబుకు మిగతా 2లో

## ఆదాయ వనరుగా రుషికొండ ప్యాలెస్




▶▶విశాఖలోని రుషికొండ ప్యాలట సను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు.

▶▶రుషికొండ భవనాల సద్వినియోగంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం 5వ సమావేశం ఉదయం సచివాలయంలో జరిగింది.

▶▶ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాలవీరాంజనేయస్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు.

## 'యుద్ధం ఆగదు.. లెబనాన్‌పై దాడులు కొనసాగుతాయి

ఈ శాంతి నిర్ణయానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలుపుతూనే.. మరో సంచలన విషయాన్ని బయట పెట్టారు. ఈ కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు మాత్రం వర్తించదంటూ నెతన్యాహు కార్యాలయం స్పష్టం చేసింది.హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై దాడులను నిలిపి వేయడం వంటి షరతులకు ఇరాన్ అంగీకరించిన నేపథ్యంలోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇరాన్ అణు కార్యక్రమం, క్షిపణి ప్రయోగాలు, ఉగ్రవాద కార్యకలాపాల నుంచి ప్రపంచానికి ముప్పు కలగకుండా అమెరికా చేస్తున్న ప్రయత్నాలను తాము సమర్థిస్తున్నట్లు నెతన్యాహు వెల్లడించారు. ఇరాన్‌తో జరగబోయే చర్చల్లో ఇజ్రాయెల్, దాని మిత్ర దేశాల ప్రయోజనాలకు భంగం కలగకుండా చూస్తామని అమెరికా తమకు హామీ ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే.. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన ప్రకటనకు, ఇజ్రాయెల్ వైఖరికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. "లెబనాన్ సహా అన్ని ప్రాంతాల్లో కాల్పుల విరమణ అమల్లోకి వస్తుంది" అని షెహబాజ్ షరీఫ్ ప్రకటించగా.. నెతన్యాహు మాత్రం లెబనాన్‌ను ఈ పరిధి నుంచి మినహాయించారు అని తెలిపారు. అంటే ఇరాన్‌తో యుద్ధం ఆగినా.. లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతాయనేది స్పష్టం అవుతోంది.మరోవైపు ఇరాన్ ప్రతిపాదించిన తన 10 సూత్రాల శాంతి ప్రణాళికలో.. తమ మిత్రదేశాలపై కూడా దాడులు చేయకూడదని ఒక ప్రధాన షరతును విధించింది. అయితే ఇజ్రాయెల్ మాత్రం ఈ షరతును ఏమాత్రం పట్టించుకోకుండా దక్షిణ లెబనాన్‌లోని ప్రధాన నగరాల లక్ష్యంగా ఐడీఎఫ్ దళాలతో భీకర దాడులు చేస్తోంది. కాల్పుల విరమణ చర్చలు జరుగుతున్నప్పటికీ.. లెబనాన్ సరిహద్దులో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత ఉధృతం చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చూడాలి మరి ఈ కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుందా లేదా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో ఆగిపోతుందా అనేది.

## ప్రపంచశాంతికి గొప్పరోజు.. పశ్చిమాసియాలో సువర్ణోధ్యాయం

ఇది గొప్పరోజని మీడియా సమావేశంలో తెలిపారు.అలాగే పశ్చిమ ఆసియాలో ఇదొక సువర్ణోధ్యాయం కాబోతోందన్నారు. ఇరాన్ కు ఇక చాలు అని అనిపించిందని.. యుద్ధం పేరు ప్రస్తావించకుండా పేర్కొన్నారు. ఇక ఇరాన్ టెహ్రాన్ నిర్మాణాన్ని ప్రారంభించుకోవచ్చన్నారు.హోర్ముజ్ జలసంధి రీఓపెన్ కోసం ప్రపంచదేశాలన్నీ ఎదురుచూస్తున్న క్రమంలో.. తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఆ జలసంధి మీదుగా అన్ని రవాణాలు సజావుగా జరిగేందుకు అమెరికా బలగాలు ఉంటాయన్నారు. అన్నీ సవ్యంగా జరిగేందుకు అమెరికా మద్దతు పూర్తిగా ఉంటుందన్నారు.ఇరాన్ కు మున్ముందు మంచిరోజులు ఉన్నాయని తెలిపారు. ఈ కాల్పుల విరమణ ఒప్పందం వెనుక చైనా హస్తం కూడా ఉందా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ఆ విషయం తన దృష్టికి కూడా వచ్చిందని, అది నిజమేనని అనుకుంటున్నట్లుగా చెప్పారు.

## మొదటి సారి ఎమ్మెల్యే అయిన తర్వాత బీపీ, రెండోసారి ఎమ్మెల్యే అయిన తర్వాత షుగర్ వచ్చాయి

పదవీకాలం పూర్తి చేసుకున్న వైసీపీ సర్పంచ్‌లను నగరిలోని తన నివాసంలో ఆమె సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రాజకీయాలు అంటేనే మానసిక ఒత్తిడితో కూడుకున్నవని రోజా పేర్కొన్నారు. "మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు బీపీ సమస్య వచ్చింది. రెండోసారి గెలిచిన తర్వాత షుగర్ బారిన పడ్డాను" అని ఆమె తన వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితిని వివరించారు. గత వైసీపీ పాలనలో జగన్ నేతృత్వంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించామని, ప్రజల మధ్య ఉంటూ సమస్యలు పరిష్కరించడం తమ పార్టీ సంస్కృతి అని చెప్పారు. ఎన్నికల సమయంలో కూటమి నేతల్లా తాము అబద్ధాలు చెప్పలేకపోయామని, అందుకే ఓటమి పాలయ్యామని ఆమె వ్యాఖ్యానించారు.వైసీపీ సర్పంచ్‌లు గర్వంగా ప్రజల్లో తిరిగేలా పనులు చేశారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అబద్ధాలతో గెలిచిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. తమ పార్టీకి ఉన్న ప్రజాబలమే మళ్లీ తమను గెలిపిస్తుందని రోజా ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తను ఎదుర్కొన్న ఆరోగ్య సవాళ్లు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఇంటరెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న వైసీపీ సర్పంచ్‌లను రోజా నగరిలోని తన నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలు అంటేనే మానసిక ఒత్తిడితో కూడుకున్నవని పేర్కొన్నారు.తాను మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు బీపీ సమస్య వచ్చిందని, రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత షుగర్ బారిన పడ్డానని ఆమె తన వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితిని గురించి రోజా వెల్లడించారు. గత వైసీపీ పాలనలో జగన్ నేతృత్వంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించామని, ప్రజల మధ్య ఉంటూ సమస్యలు పరిష్కరించడం తమ పార్టీ సంస్కృతి అని చెప్పారు.ఎన్నికల సమయంలో కూటమి నేతల్లా తాము అబద్ధాలు చెప్పలేకపోయామని, అందుకే ఓటమి పాలయ్యామని రోజా అన్నారు. వైసీపీ సర్పంచ్‌లు గర్వంగా ప్రజల్లో తిరిగేలా పనులు చేశారని మెచ్చుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ పార్టీ సత్తా ఏంటో చాటాలని పిలుపునిచ్చారు. అబద్ధాలతో గెలిచిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

## బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు విష నాగులు: ఖర్గే

ఈ వ్యాఖ్యలపై మండిపడిన బీజేపీ నేతలు ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసోంలోని నీలంబజార్‌లో నిర్వహించిన సభలో సోమవారం ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ప్రకారం... నమాజ్ చేసే సమయంలోనైనా విష నాగు కనిపిస్తే నమాజ్ ఆపి.. చంపాలని ఉందని పేర్కొన్నారు. లేదంటే మనుగడ ఉండదని చెప్పారు. ఇక్కడ ఆ విష నాగులు బీజేపీ, ఆర్ఎస్ఎస్ లేనని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా.. బీజేపీ వారిని చంపాలని ముస్లింలను కాంగ్రెస్ రెచ్చగొడుతోందని ఆరోపించారు. ఇండియన్ జిహాదీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు.

## రూ.185 కోట్లతో విజయవాడ స్టేడియం అభివృద్ధి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు యువనేత, మంత్రి నారా లోకేశ్ ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. లోకేశ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాంధ్ర ప్రదేశ్ కావడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియాన్ని (ఏజీఎంసీ) వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ స్టేడియం అభివృద్ధి కోసం ఖేలో ఇండియా ద్వారా రూ.20 కోట్లు, శాప్ ద్వారా మరో రూ.20 కోట్లు.. అలాగే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.160 కోట్లను మూడు దశల్లో ఖర్చు చేయనుందని మంత్రి మండిపల్లి తెలిపారు. విజయవాడకు తలమానికంగా నిలిచిన ఈ స్టేడియం గత ప్రభుత్వ పాలనలో ఐదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైందని మంత్రి మండిపడ్డారు. ప్రస్తుతం ఎంపీ కేశినేని శివనాథ్ నాయకత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, శాప్ సమన్వయంతో దీని అభివృద్ధికి జీవో తీసుకురావడం జరిగిందని చెప్పారు. విజయవాడ స్టేడియం అభివృద్ధితోపాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా క్రీడల వికాసానికి ఎంపీ అపూర్వ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం మంత్రులు, ఎంపీలు నిరంతరం కేంద్ర మంత్రులను కలిసి ఏపీకి కావాల్సిన నిధులను సాధిస్తున్నారని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విజయవాడ ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి శాశ్వత గుర్తింపు రావడంతో విజయవాడకు మహర్దశ పట్టనుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అమరావతి ప్రాంతంతో పాటుగా విశాఖ, తిరుపతి, విజయవాడ నగరాల్లో క్రీడా వసతులు మెరుగవుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియాన్ని సుమారు రూ.185 కోట్ల వ్యయంతో మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నట్లు ఎంపీ వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ కానుందని, స్పోర్ట్స్ యూనివర్శిటీ కూడా ఏర్పాటు కానుందని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని శివనాథ్ తెలిపారు. మహిళా క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. 2029 నాటికి విజయవాడ, అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించేలా కూటమి సర్కార్ ముందుకు సాగుతోందన్నారు.

## ఆదాయ వనరుగా రుషికొండ ప్యాలెస్

విశాఖలోని రుషికొండ ప్యాలట సను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. రుషికొండ భవనాల సద్వినియోగంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం 5వ సమావేశం ఉదయం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాలవీరాంజనేయస్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు. మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ రుషికొండ భవనాలను కేవలం ప్రభుత్వ ఆస్తిగా ఉంచకుండా ప్రజల సందర్శనకు అనుమతించి తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరే మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. సీఆర్‌జెడ్ నిబంధనల ప్రకారం హిల్‌ట్ష?పపై 2,400 చ.మీ, కొండ కింద మరో 2,400 చ.మీ కలిపి మొత్తం 4,800 చదరపు మీటర్ల భూమి అందుబాటులో ఉందని కమిటీ ప్రాథమికంగా గుర్తించిందని చెప్పారు. దీని ఆధారంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ భవనల నిర్వహణకు తాజ్, ఎట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి ప్రఖ్యాత అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి కనబరిచాయని తెలిపారు. గత ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలతో నిర్మించిన ఈ ప్యాలెస్ నిర్వహణ, విద్యుత్ చార్జీల కోసమే నెలకు రూ.25 లక్షల ప్రజాధనం ఖర్చవుతోందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకూ జరిగిన భేటీల సారాంశంతో కూడిన తుది నివేదికను త్వరలోనే సీఎం చంద్రబాబుకు అందజేస్తాని మంత్రి తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు ఈ అంశాన్ని క్యాబినెట్ ముందు ఉంచి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఈడీ పద్మావతి, శేషగిరి పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా పటిష్ఠమైన కనెక్టివిటీ వ్యవస్థను నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో బుధవారం రహదారులు-భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారుల నిర్వహణ, గుంతలు లేని రోడ్లు, ఈవీ బస్సుల వినియోగం, పోర్టు కారిడార్ల అభివృద్ధి వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఔటర్ కారిడార్ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. నగరాలకు రింగ్ రోడ్లు నిర్మించడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీతో అనుసంధానించేలా రహదారుల నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రహదారుల నిర్వహణ అత్యంత పటిష్టంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45,433 కిలోమీటర్ల రోడ్లలో, ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్లపై గుంతలు పడిన వెంటనే మరమ్మతులు చేపడితే సమస్యలు ఉండవని, ఇది నిరంతర ప్రక్రియగా సాగాలని సూచించారు.

రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ రహదారుల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు నల్లరేగడి నేలలున్న ప్రాంతాల్లో హైబ్రీడ్ మోడల్‌లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్లు నిర్మించాలని, కాలువ గట్ల వెంబడి తరచూ దెబ్బతింటున్న 570 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కొత్త సాంకేతికతపై యూనివర్సిటీలతో అధ్యయనం చేయించాలని సూచించారు.రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 471 గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రహదారుల అభివృద్ధి పనులు రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పుష్కరాల కోసం రూ.400 కోట్ల 'సాస్కీ' నిధులతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోర్టులు గుండెకాయ వంటివని, వాటిని కలుపుతూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని చంద్రబాబు అన్నారు. పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ తరహాలో, తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను పోర్టుల హబ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్ల నిర్మాణంతో లాజిస్టిక్స్ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులను అనుసంధానిస్తూ, పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వరకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా నిర్మించాలని చెప్పారు. దీనికి అవసరమైన ఆర్థిక వనరులను 'ఏపీ లింక్' ద్వారా సమకూర్చు కోవాలని సూచించారు."జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం జరుగుతుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణం ద్వారా సమీప ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు.

పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రంగా మారుతున్న ఏపీ నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సరుకు రవాణా సులభతరం కావాలని చెప్పారు. ఖరగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం-దోర్నాల, కల్వకుర్తి-నంద్యాల వంటి జాతీయ రహదారులతో కనెక్టివిటీ మరింత పెరుగుతుందని తెలిపారు. రాబోయే రెండేళ్లలో 1335 కిలోమీటర్ల జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తాయని, ఈ ఏడాదిలోనే రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.ప్రజా రవాణాను అతి తక్కువ వ్యయంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, దీనికి ఎలక్ట్రిక్ బస్సుల వినియోగమే సరైన మార్గమని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం కిలోమీటరుకు రూ.72గా ఉన్న ఈవీ బస్సు నిర్వహణ వ్యయాన్ని తగ్గించేందుకు వివిధ మోడళ్లను అధ్యయనం చేయాలని సూచించారు. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అన్ని కేటగిరీల్లోనూ ఏసీ ఈవీ బస్సులనే నడపాలని, ప్రజల్లో ఈ-సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించి దానిని ఒక మాస్ ట్రాన్స్‌పోర్ట్‌గా మార్చాలని సీఎం స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రహదారులను గుంతలు లేకుండా పటిష్ఠంగా తీర్చిదిద్దాలని, ప్రజా రవాణాకు తక్కువ ఖర్చుతో ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతి సచివాలయంలో బుధవారం ఆయన రహదారులు, భవనాలు (ఆర్ అండ్ బీ), రవాణా శాఖల పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్లకు పైగా రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. కేవలం మరమ్మతులు చేయడమే కాకుండా, ఆయా ప్రాంతాల్లోని భౌగోళిక పరిస్థితులను శాస్త్రీయంగా అధ్యయనం చేసి, వాటికి అనుగుణంగా నాణ్యమైన రోడ్లను నిర్మించాలని సూచించారు. మెరుగైన రహదారుల ద్వారానే ప్రజలకు మౌలిక సదుపాయాలు చేరువవుతాయని, తద్వారా రాష్ట్రాభివృద్ధి వేగవంతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రజా రవాణా వ్యవస్థపైనా సమీక్షలో చర్చించారు. సామాన్యులపై భారం తగ్గించేలా, అతి తక్కువ వ్యయానికే ప్రయాణం సాగించేందుకు వీలుగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది నా పాదయాత్ర... చంద్రబాబుకు సినిమా చూపిస్తాం

ప్రతిరోజూ సినిమా చూపిస్తామని జగన్ హెచ్చరించారు. గత ప్రభుత్వంలో తాము చేసిన అప్పుల్లో మెజారిటీ వాటా (రూ. 2.73 లక్షల కోట్లు) నేరుగా డీబీటీ ద్వారా ప్రజల ఖాతాల్లోకి చేరిందని తెలిపారు. చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని... ఈ నిధులన్నీ ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు చెత్తబుట్టలోకి వెళ్లాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రగతిని తిరోగమనంలోకి నెట్టారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు.దోచుకో.. పంచుకో.. తినుకో.. అనే కాన్సెప్ట్‌తోనే రాష్ట్రంలో చంద్రబాబు పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గ పార్టీ కేడర్‌తో జరిగిన భేటీలో ఆయన కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వచ్చే ఏడాది నా పాదయాత్ర ఉంటుంది. పాదయాత్రలో ప్రజలతో మమేకం అవుతాను. నా పాదయాత్ర ప్రారంభమైన తర్వాత వైఎస్సార్‌సీపీ శ్రేణులు చంద్రబాబుకు ప్రతిరోజూ సినిమా చూపించడం ఖాయం అని వైఎస్ జగన్ అన్నారు. ఎప్పటిలాగే చంద్రబాబు తెచ్చిన ఎన్నికల మేనిఫెస్టో చెత్త బుట్టలోకి వెళ్లిపోయింది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మోసాలుగా తేలిపోయాయి. మన ప్రభుత్వంలో తీసుకొచ్చిన పథకాలన్నీ చంద్రబాబు రద్దు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో తిరోగమనం కనిపిస్తోంది. మన పాలనలో రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే.. అందులో డీబీటీ(సంక్షేమం పేరిట నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ) ద్వారా రూ.2.73 లక్షల కోట్లు ఇచ్చాం. కానీ చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ.3.52 లక్షల కోట్లు చేశారు. చంద్రబాబు తెచ్చిన అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి పోయాయి? అని వైఎస్ జగన్ నిలదీశారు.రాజధాని విషయంలో తమ పార్టీ ఒక స్పష్టమైన, ఆచరణాత్మకమైన ప్రణాళికతో ఉందని వైసీపీ అధినేత జగన్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ కేడర్ సమావేశంలో పాల్గొన్న ఆయన, అమరావతి ప్రాజెక్టును ఒక 'దోపిడీ గని'గా అభివర్ణిస్తూ 'మావిగన్' ప్రతిపాదనపై కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడమే చంద్రబాబు లక్ష్యమని జగన్ ఆరోపించారు. కేవలం కాంట్రాక్టుల ద్వారా కమీషన్లు దండుకోవడానికే అమరావతిని తెరపైకి తెచ్చారని, ఇది ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. రాజధానికి సంబంధించి ఆయన రెండు ప్లాన్లను సూచించారు.విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా, అమరావతిని శాసన రాజధానిగా ఉంచడాన్ని మంచి ఆప్షన్ గా చెప్పారు. ఒకవేళ వికేంద్రీకరణ వద్దనుకుంటే... మచిలీపట్నం, విజయవాడ, గుంటూరులతో కూడిన 110 కిలోమీటర్ల కారిడార్‌ను (మావిగన్) రాజధానిగా అభివృద్ధి చేయాలని సూచించారు.అమరావతి కోసం రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేసే బదులు, అందులో కేవలం 10 శాతం పెడితే 'మావిగన్' ప్రాంతంలో అద్భుతమైన మౌలిక వసతులు కల్పించవచ్చని జగన్ వివరించారు. హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో చదరపు అడుగు ధర రూ. 4,500 ఉంటే, అమరావతిలో రూ. 14,000 కట్టబెడుతున్నారని, ఇది అతిపెద్ద దోపిడీ అని ఆయన ధ్వజమెత్తారు. అభివృద్ధి కేవలం ఒకే చోట కేంద్రీకృతం కాకూడదని, అమరావతి వెనుక ఉన్నది కేవలం సంపన్నుల ప్రయోజనాలేనని జగన్ తన కేడర్‌కు వివరించారు. మహిళలను ఉద్దేశించి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ చేసినవి దుర్మార్గపు వ్యాఖ్యాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ కేడర్ సమావేశంలో ఆయన కూటమి పాలనలో మహిళలపై జరుగుతున్న అరాచకాలపై మరోసారి స్పందించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణుల భార్యల పట్ల ఇంత దుర్మార్గంగా మాట్లాడతారా?. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణవి దుర్మార్గంగా మాట్లాడారు. రాధాకృష్ణ మాట్లాడింది తప్పని చెప్పకుండా.. చంద్రబాబు, లోకేష్, పవన్‌లు సమర్థిస్తారా?. మహిళల పట్ల ఈ ప్రభుత్వానికి గౌరవం లేదు. కూటమి నేతలే మహిళల్ని వేధిస్తున్నారు. జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అరాచకాలను ప్రశ్నిస్తే.. బాధిత మహిళను పోలీసుల సమక్షంలోనే కొట్టారు. ఎస్పీ ఆఫీసులోకి ఎమ్మెల్యే చొరబడడం ఏంటి?. దానికి చంద్రబాబు పంచాయితీ చేశారు. కేజీబీవీ ప్రిన్సిపాల్‌ను వేధించిన కూన రవిపై చర్యలేవి?. మహిళలతో అశ్లీల వీడియో కాల్స్ మాట్లాడిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే అహ్మద్‌పై చర్యలేవి?. మంత్రి సంధ్యారాణి పీఏ మీద ఏం చర్యలు తీసుకున్నారు?. తిరిగి బాధిత మహిళపైనే కేసులు పెట్టారు.

# అభ్యంతరకర వ్యాఖ్యలను హర్షించే రోజులకు కాలం చెల్లింది

అవసరమైతే న్యాయస్థానాల ద్వారా పోరాటం చేయాలని కూటమి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వైఎస్సార్సీపీ నేతలు చేస్తున్న దిగజారుడు వ్యాఖ్యలను అదే స్థాయిలో తిప్పికొట్టడం కంటే, బాధ్యతాయుతమైన ధోరణితో వ్యవహరించడమే సరైన పద్ధతి అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు నాయుడు సతీమణిపై జరిగిన అనుచిత వ్యాఖ్యలను పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. అప్పట్లో జగన్ అటువంటి వ్యాఖ్యలను ప్రోత్సహించారని, సొంత భార్యను కారుతో పోల్చి మాట్లాడిన వైనాన్ని ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని ధ్వజమెత్తారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ఆ పార్టీ నైజమని, కానీ కూటమి పార్టీలు ఆ బాటలో వెళ్ళకూడదని పవన్ హితవు పలికారు.వైఎస్సార్సీపీ నేతలు నేటికీ అభ్యంతరకర భాషను వాడుతూ రాజకీయ విలువలను దిగజారుస్తున్నారని పవన్ మండిపడ్డారు. అధికారంలో ఉన్నా లేకపోయినా వారి వాచాలత్వంలో మార్పు రాలేదని విమర్శించారు. ఎదుటివారి స్థాయికి మనం పడిపోకుండా, చట్టం పరిధిలో ఉంటూనే ప్రజాస్వామ్యబద్ధంగా వారి వైఖరిని ఎండగట్టాలని కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన సూచించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట వైసీపీ ఆందోళనలు చేయడంపై జనసేన అగ్రనేతలు స్పందించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు దాడికి యత్నించిన ఘటనను ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారని అన్నారు. ఈ అంశంపై పార్టీ ముఖ్యులతో బుధవారం ఉదయం చర్చించారని తెలిపారు. ఏబీఎన్ ఛానెల్‌లో ప్రసారమైన వీకెండ్ కామెంట్‌లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని చెప్పారు. 'జెన్ -- జీ'ని తక్కువ అంచనా వేయొద్దని పవన్ కల్యాణ్ పలు సందర్భాల్లో జెన్ -- జీ గురించి ప్రస్తావిస్తారని అన్నారు. జెన్ జీ తరం వారి ఆలోచనలను, వారి నిశిత పరిశీలనను ప్రజా జీవితంలో ఉన్నవారు తక్కువ అంచనా వేయకూడదని పవన్ కల్యాణ్ స్పష్టంగా చెప్పారని అన్నారు.ప్రజా ప్రతినిధులు, నాయకులు, సెలబ్రిటీస్ నడవడికను, వారి నోటి నుంచి వచ్చే ప్రతి మాటను జెన్ -- జీ పరిశీలిస్తుందని అన్నారు. 90వ దశకం రాజకీయాలు, హద్దులు దాటే మాటలు, అభ్యంతరకర వ్యాఖ్యలను హర్షించే రోజులకు కాలం చెల్లిందనే వాస్తవాన్ని ప్రజా క్షేత్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ, విశ్లేషకులు పరిగణనలోకి తీసుకోవాలని పవన్ కల్యాణ్ బలంగా చెబుతున్నారని ప్రస్తావించారు. జనసేన నాయకులకు, వీర మహిళలకు, శ్రేణులకు కూడా ఈ విషయాన్ని ప్రస్ఫుటంగా తెలియజేయాలని పార్టీ ముఖ్యులను పవన్ కల్యాణ్ ఆదేశించారని జనసేన అగ్రనేతలు పేర్కొన్నారు.పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి జరగాలన్నా, అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టాలన్నా అది బీజేపీకే సాధ్యమని అన్నారు.అసోంలోని బరాక్ ప్రాంతంలో బెంగాలీలు ఎక్కువగా ఉంటారు.

# కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం

పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు నాయకులను నారా లోకేశ్ మందలించారు.మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి వరుసగా నాలుగు వారాలు కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ నిర్వహించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నాలుగు వారాల నుంచి కేడర్ సమావేశాలు నిర్వహించని పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, నాలుగు వారాల నుంచి గ్రీవెన్స్ నిర్వహించని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్ల నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని లోకేశ్ హుకుం జారీ చేశారు. ఇకముందు ఇలానే వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. నేతల పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని చెప్పారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని తెలిపారు. 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ ఆత్మీయ భేటీ అయ్యారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు.రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 87వ రోజు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.దక్షిణ కోస్తా రైల్వే ఏర్పాటు నేపథ్యంలో విజయవాడలోని లోకో పైలట్ల గ్యాలా డిపోను తరలించవద్దని సిబ్బంది మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. కొవిడ్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన తమను ఆదుకునేందుకు రీప్లేస్‌మెంట్ వాహనాలను ఇప్పించాలని హైర్ బస్సుల యజమానులు కోరారు.కర్నూలు జిల్లా, గూడెంపాడుకు చెందిన ఎస్. చిన్న శివమ్మ అనే మహిళ తన వారసత్వ ఆస్తి అయిన 2.63 ఎకరాల భూమిని కొందరు కబ్జా చేశారని, దీనిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మంత్రిని అభ్యర్థించారు. ప్రజలు సమర్పించిన వినతులను సావధానంగా విన్న లోకేశ్, వాటిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నెంబర్ వ న్‌గా నిలిచిందని, వరు సగా మూడు సార్లు మొదటి ర్యాంకు సాధించిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

## అమరావతిలో రూ.2,534 కోట్లతో కేంద్రం భారీ నిర్మాణాలు

ఫైల్‌కు క్లియరెన్స్ రావాల్సి ఉంది.అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ వెలువడిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఏపీ అధికారులు ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్‌కు సమర్పించారు. వచ్చే కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అనుమతి లభించే అవకాశం ఉంది. ప్రాజెక్టు తదుపరి అనుమతులకు కీలకమైన కేబినెట్ సెక్రటేరియట్ క్లియరెన్స్ మాత్రమే పెండింగ్ ఉంది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఫైల్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపారు.అమరావతిలో కేంద్ర నిర్మాణాల కోసం మొత్తం 22.53 ఎకరాల భూమిని కేటాయించారు. సీపీడబ్ల్యూడీ కోసం 22.53 ఎకరాల భూమిని ఏపీ ప్రభుత్వం ఆఫర్ చేసింది. ఇందులో 5.53 ఎకరాలు సెక్రటేరియట్ నిర్మాణానికి, 17 ఎకరాలు నివాస సముదాయాల ఏర్పాటుకు కేటాయించారు. కేబినెట్ సెక్రటేరియట్ నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంది.అమరావతి లో కేంద్ర కార్యాలయాల ఏర్పాటుకు అడుగులు పడ్డాయి. ఏపీ రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ వెలువడిన గెజిట్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర అధికారులు ఇప్పటికే కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్ కు సమర్పించారు.ప్రస్తుతం ఈ కీలక ప్రతిపాదన కేంద్ర క్యాబినెట్ ముందు ఉంది. మరోవైపు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ పంపిన ఫైలుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ఆమోదం తెలపడంతో ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక అడ్డంకులు తొలగిపోయాయి. వచ్చే క్యాబినెట్ సమావేశంలో దీనిపై తుది క్లియరెన్స్ వచ్చే అవకాశం ఉందని పలువురు అంచన వేస్తున్నారు.మరోవైపు అమరావతిలో నిర్మాణాల కోసం భారీగా భూమి కేటాయింపు జరిగింది. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల కోసం ఏపీ ప్రభుత్వం మొత్తం 22.53 ఎకరాల భూమిని ఆఫర్ చేసింది. ఈ భూమిలో 5.53 ఎకరాలను కేంద్ర సెక్రటేరియట్ భవన నిర్మాణానికి, మిగిలిన 17 ఎకరాలను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల కోసం కేటాయించారు. భూమి కేటాయింపు ప్రక్రియ ఇప్పటికే పూర్తి కావడంతో కేంద్రం తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది.క్లియరెన్స్ రాగానే పనులు పరుగులు తీయనున్నాయి. క్యాబినెట్ సెక్రటేరియట్ నుండి అనుమతి లభించిన వెంటనే అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభంకానున్నాయి. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట కొలువుదీరడం ద్వారా పాలన మరింత సులభతరం కావడమే కాకుండా, రాజధాని ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి మరింత ఊపందుకుంటుంది. ఈ పరిణామంతో అమరావతికి జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించనుందిఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. "అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం" అని స్పష్టం చేశారు.పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

శుక్రవారం - 10 - ఏప్రిల్ - 2026

# సమాచార హక్కు చట్టం 2025

### రిజిస్ట్రేషన్ సేవలపై ప్రజలకు అవగాహన సదస్సు



యాడికి ఏప్రిల్ 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టం 2025 రిజిస్ట్రేషన్ సేవల గురించి సబ్ రిజిస్టర్ షేక్ జాఫర్ సాదిక్ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సబ్ రిజిస్టర్ షేక్ జాఫర్ సాదిక్ మాట్లాడుతూ పబ్లిక్ డేటా ఎంట్రీ, స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన తీసుకొనుట, ప్రజలకు జరుగు లాభాల గురించి రిజిస్ట్రేషన్ సేవలను ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున అవగాహన సదస్సులో పాల్గొన్నారు..



## అగ్ని ప్రమాద బాధితులకు యూటీఎఫ్ విరాళం

గోకవరం-నెటీసుబోదయ. :గోకవరం మండలం రంప యర్రం పాలెం గ్రామంలో కుంజాల రఘు



పతి,కుటేటి దుర్గారావు చెందిన రెండు తాటికిల్లు అగ్ని ప్రమాదం జరిగి కాలిపోయాయి అందులో భాగంగా బాధితులు వస్తువులు,దుస్తులు, బంగారం, వెండి మిగతా అన్ని వస్తువులు దగ్ధం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న గోకవరం యూటీఎఫ్ మండల ఉపాధ్యాయులందరూ వారి కుటుంబానికి అండగా నిలిచారు. వారికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం అందించారు. 40,వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. యూటీఎఫ్ యొక్క సామాజిక స్పృహలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు చేస్తామని సమాజంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మా కర్తవ్యమని మండల యూటీఎఫ్ అధ్యక్షులు పంతం త్రిమూర్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల మాజీ అధ్యక్షులు వేమన వెంకట రమణ, ప్రేమ్ కుమార్, గాంధీ, హరనాథ్, జిల్లా కార్యదర్శి నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి పి.వి.ఎస్.ఎస్.డి. ప్రసాద్ , ఎం. పార్ధ ,యూ. సుబ్రహ్మణ్యం, ఎస్. విశ్వనాథ్, పి. నాగేశ్వరావు, ఎం. వల్లభ,టి. నాగేశ్వరావు బి. నవీన్ పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు 20వేలు ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే చంటిబాబు

గోకవరం-నేటి శుభోదయ.:రంప ఎర్రం పాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు పరామర్శించి, 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ



అధైర్య పడద్దని మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు వెంట వైఎస్ఆర్సిపి నాయకులు తొట్ట సత్యనారాయణ, దొడ్డ విజయ భాస్కరరావు, కశిరెడ్డి సతీష్ బత్తిన రామస్వామి నరుకుల వెంకటేశ్వరరావు, పాటి సత్తిబాబు, పాలిక కుమార్, నక్క శ్రీకాంత్ ఉన్నారు.

## 'ప్రైవేటు విద్యాలయాలు వద్దు. ప్రభుత్వ విద్యాలయాలే ముద్దు

### గుమ్ములూరు గ్రామంలో కొత్త విద్యార్థుల నమోదు ప్రక్రియ డ్రైవ్ నిర్వహించారు..

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.);జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల గుమ్ములూరు గ్రామంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గంగాభవాని జండా ఊపి ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను ప్రారంభించారు. సుమారు పదిమంది విద్యార్థులను ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలకు అడ్మిషన్ రాయడం జరిగింది. ఈ సందర్భంగా





ప్రధానోపాధ్యాయిని గంగాభవాని మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని వసతులు సౌకర్యాలు ప్రభుత్వం సమకూరుస్తుందని, వ్యయ ప్రయాసలకు లోను కాని విధంగా తమ పిల్లలకు విద్యాబోధనను అందించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 'ప్రైవేటు విద్యాలయాల వద్దు.. ప్రభుత్వ విద్యాలయాలే ముద్దు' అనే నినాదంతో గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్ చంద్రబోస్, నాగేశ్వరరావు, చిన్నారావు, కవితా ప్రియదర్శిని, లక్ష్మీ ప్రసన్న, త్రిలక్ష్మీ, జాకబ్ రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## మహిళలను కించపరిచేలా కథనాలను ప్రసారం ఏబీఎన్ రాధాకృష్ణపై గుడివాడ పోలీసులకు వైఎస్ఆర్సీపీ నేతల ఫిర్యాదు



గుడివాడ, ఏప్రిల్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణపై గుడివాడ వన్టౌన్ పోలీస్ స్టేషన్లో వైఎస్ఆర్సీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. తమ పార్టీకి చెందిన మహిళా నేతలను, కార్యకర్తలను కించపరిచేలా కథనాలను ప్రసారం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధాకృష్ణ తన పత్రిక మరియు ఛానల్ వేదికగా వైఎస్ఆర్సీపీ మహిళా నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది మహిళా లోకాన్ని అవమానించడమేనని ఫిర్యాదులో పేర్కొన్నారు. తప్పుడు వార్తలు ప్రసారం చేస్తూ సమాజంలో విద్వేషాలు రెచ్చగొడుతున్న రాధాకృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.ఫిర్యాదు చేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ, రాజకీయ ప్రయోజనాల కోసం మహిళల గౌరవంతో ఆడుకోవడం తగదని హెచ్చరించారు. మీడియా ముసుగులో వైఎస్ఆర్సీపీ మహిళా నాయకులపై వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సహించరానిదని రాధాకృష్ణ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, ఎంవీ నారాయణరెడ్డి, కాకొల్లు ప్రసాద్, ఆగస్త్య కృష్ణమోహన్, మలిరెడ్డి లింగారెడ్డి, చింత నాని, చుండూరు శేఖర్, జోషి, కందవల్లి రవి, హారిక, మూడేళ్ల ఉమా, రమీజా, బట్టిపటి శ్రీనివాసుల రెడ్డి, ప్రసాదు, బాలు, జెర్మియా తదితరులు పాల్గొన్నారు.

# 'రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

### ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..' కోటి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. బుధవారం కోరుకొండ మండలం కోటి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీరంగపట్నం పి.ఏ. సి.ఎస్. అధ్యక్షులు అడపా వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు.. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమ అయ్యేలా పారదర్శకత పాటిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ధాన్యం నాణ్యత పరిశీలనలో రైతులకు అన్యాయం జరగకూడదని, తేమ శాతం విషయంలో నిబంధనల ప్రకారం వ్యవహరించాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి సకాలంలో కొనుగోలు ప్రక్రియను చేపట్టి రైతులకు అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే బత్తుల స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీమతి తనకాల వెంకటరమణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు తనకాల నాగేశ్వరరావు, శ్రీరంగపట్నం పిఎసిఎస్ అధ్యక్షులు అడపా వీరబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, పార్టీ నాయకులు చదువు ముక్తేశ్వరరావు, వ్యవసాయ అధికారులు,మండల స్థాయి అధికారులు, పౌరసరఫరాల శాఖ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో యువతకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### -ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



విజయవాడ, గోవా,ఏప్రిల్ 9( అజయ్ నారగాని - నేటి శుభోదయ)దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం పెరగాలంటే, చట్టసభల్లో 40 ఏళ్ల లోపు వారికి కనీసం 33 శాతం సీట్లను రొటేషన్ పద్ధతిలో రిజర్వ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రతిపాదించారు. గోవాలో జరుగుతున్న కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) పశ్చిమ ప్రాంత సదస్సులో 'దేశాభివృద్ధిలో యువ శాసనకర్తల పాత్ర' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. సగటు భారతీయుడి వయసు 32 ఏళ్లు కాగా, లోక్‌సభ సభ్యుల సగటు వయసు 56, ఏపీ శాసనసభ్యుల సగటు వయసు 53 ఏళ్లుగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సగటు పౌరుడికి, ప్రజాప్రతినిధులకు మధ్య వయసులో 20 ఏళ్ల వ్యత్యాసం ఉండటంపై అందరూ ఆలోచించాలన్నారు. 18వ లోక్‌సభలో 40 ఏళ్ల లోపు యువత కేవలం 11 శాతం మాత్రమే ఉండగా, ఏపీ అసెంబ్లీలో ఇది 7 శాతానికే పరిమితమైందని వివరించారు. చట్టసభల్లో కొందరు శాసనసభ్యుల ప్రవర్తన కారణంగా యువత రాజకీయాలను ఏవగించుకుంటున్నారని, ప్రజాప్రతినిధుల పనితీరు ఆదర్శప్రాయంగా ఉంటేనే రాజకీయాల పట్ల యువతకు గౌరవం కలుగుతుందని స్పీకర్ పేర్కొన్నారు. విద్యార్థి దశలో రాజకీయాలకు దాదాపు తెరపడటం, విశ్వవిద్యాలయాల నుంచి నాయకులు రాకపోవడం దీనికి ఒక కారణమన్నారు. 1982లో ఎన్టీ రామారావు యువతకు అవకాశాలు కల్పించడం వల్లే ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని తాను 25 ఏళ్లకే ఎమ్మెల్యేను కాగలిగానని, అవకాశం కల్పిస్తే యువత తప్పక రాణిస్తుందని ఆయన గుర్తు చేసుకున్నారు. త్వరలో రాబోతున్న మహిళా రిజర్వేషన్ల తరహాలోనే, చట్టసభల్లో యువతకు సైతం రిజర్వేషన్లు కల్పించాలని అయ్యన్నపాత్రుడు సూచించారు. ఈ ఆలోచన విమర్శలకు దారితీసినప్పటికీ, విభిన్నంగా ఆలోచించి యువతను చట్టసభల్లోకి తీసుకువస్తేనే కొత్త ఆలోచనలతో మెరుగైన భవిష్యత్తుకు పునాదులు పడతాయని ఆయన స్పష్టం చేశారు.

## వేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఆహారం పంపిణి



అంబేద్కర్ కోన సీమ జిల్లా పి గన్నవరం ప్రభుత్వఆసుపత్రి నందు వేణి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ నల్లా గంగా ఈశ్వరరావు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీ లకు ప్రధాన మంత్రి మాతృత్వ యోజన కార్యక్రమం లో భాగం గురు వారం ఆసుపత్రి సుపర్ డెంట్ డా కోటేశ్వరరావుడా పవన్ డా నెలపూడిరామకృష్ణ నల్లా పెద్ద కాపు డైరెక్టర్ గుడాలసంపతరావు సొసైటీ చైర్మన్ శ్రీ బొంతు సత్యనారాయణ చేతులు మీద గాఆహారం పంపిణి చేసి న్నారు వేణి ఫౌండేషన్ ప్రతి నిధులు కె సూరిబాబు టి సింహచలం కె వెంకటేశ్వ రావు పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు వేణి ఫౌండేషన్ చైర్మన్ గంగా ఈశ్వ ర రావు సేవలను సభ లో వక్త లు కొని యాడి న్నారు

## పౌష్టికాహారలోపంతో బాధపడే పిల్లలను కోతులగుట్ట ఎన్.ఆర్.సి కేంద్రాలకుతరలించాలి!.

### రాష్ట్రబాలలహక్కుల,రక్షణ కమిషన్ సభ్యులు,ఉండవల్లి గాంధీబాబు!..



వి.ఆర్.పురం, (కూనవరం) ఏప్రిల్ 9 (నేటి శుభోదయం, ప్రతినిధి) పౌష్టికాహారలోపంతో బాధపడే పిల్లలను ఎన్.ఆర్.సి, కేంద్రాలకు తరలించాలని రాష్ట్ర బాలల హక్కుల,రక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, తెలిపారు. గురువారం, కూనవరం మండలం కోతులగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి లో ఉన్న ఎన్.ఆర్.సి, కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పౌష్టికాహారలోపంతో ఉన్న పిల్లలనుఅంగన్వాడీ కార్యకర్తలు వారిపరిధిలో ఉన్నప్రాంతాలలో గుర్తించి,కోతులగుట్ట ఎన్.ఆర్.సి, కేంద్రానికి పంపించాలని ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టుఆఫీసర్, సూపెర్వైసర్ లకు సూచించారు. ఈ కేంద్రంలో పౌష్టికాహారలోపంతో ఉన్న పిల్లలకు మంచివైద్యంతో పాటు పౌష్టికాహారం అందుతుందని వివరించారు. అనంతరం ఎస్.ఎన్.సి.యు. చిన్నపిల్లల యూనిట్ ను కూడాఆయన పరిశీలించారు. ఈయూనిట్ లో చిన్నపిల్లలకు అందుతున్న వైద్య సేవలను సూపరింటెండెంట్ డా. మహేష్ బాబు,ను అడిగితెలుసున్నారు.అలాగే ఆసుపత్రిలో "మలేరియా"తో బాధ పడుతున్న వరామచంద్రపురం, మండలం రామాపురం గ్రామానికి చెందిన ఓచిన్న బాబుకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు విశాఖపట్నంపంపించాలని ఇందుకురాష్ట్ర బాలలహక్కుల కమిషన్ తరుపున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. మహేష్ బాబు,ఎస్.ఎన్.సి.యూ వైద్యురాలు డాక్టర్ ప్రజ్వల,ఐ.సి.డి.ఎస్, సి.పై.పి.వో, విమల,హెడ్ నర్స్ బి బొజ్జి,ఎన్.ఆర్.సి, కౌన్సిలర్ కె రమేష్,ఐ.సి.డి.ఎస్, సూపెర్వైసర్ వైద్య సిబ్బంది రాజమణి,రాజేశ్వరి భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సమీక్షలో సీఎం కీలక ప్రకటన పేదలకు ఊరట

### నేత జుత్తుక నాగేశ్వరరావు



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఏప్రిల్ 09 నేటి శుభోదయ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సమీక్ష సమావేశంలో కీలక ప్రకటన చేసినట్లు బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జుత్తుక నాగేశ్వరరావు తెలిపారు.స్థానిక బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2016కు ముందు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలను విక్రయించుకునే అవకాశం కల్పిస్తూ చట్టం తీసుకురానున్నట్లు సీఎం ప్రకటించినట్టు చెప్పారు.ఈ నిర్ణయంతో సుమారు 1.37 లక్షల ఎకరాల ఈనం భూములకు 22–ూ నుంచి విముక్తి లభించి, దాదాపు 75 లక్షల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేద ప్రజలకు ఎంతో మేలు చేసేలా ఉందని పేర్కొంటూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే జగ్గంపేటలో డ్రైవర్స్ కాలనీ లబ్ధిదారులకు ఈ నిర్ణయం పెద్ద ఊరట కలిగించిందన్నారు. కూటమి నాయకులు మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కాలనీవాసులు ఎదుర్కొంటున్న భూమి సమస్యలను మొదటిసారిగా వెలుగులోకి తీసుకువచ్చింది కూడా బహుజన్ సమాజ్ పార్టీనే అని గుర్తు చేశారు.లబ్ధిదారులందరినీ ఎమ్మార్వో కార్యాలయానికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించినట్లు ఆయన వెల్లడించారు.

## డ్రైవర్స్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామన్న కూటమి నాయకులు

### హర్షం వ్యక్తం చేసిన కర్నాకుల




కాకినాడ జిల్లా, జగ్గంపేట ఏప్రిల్ 09 నేటి శుభోదయ:జగ్గంపేట గ్రామపంచాయతీ పరిధిలో గత 20 రోజుల క్రితం డ్రైవర్ కాలనీ వాసులకు పట్టాలు రద్దు అనే ఆలోచన వెనక్కి తీసుకోవాలని, ఆ కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తూనే ఉన్నాము.ఈ నిరసనలు స్పందించి ఈరోజు నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ క్యాంప్ ఆఫీస్ వద్ద కూటమి నాయకులతో డ్రైవర్స్ కాలనీ వాసులు మరియు ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు సమావేశమైన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ నాయకులు పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి మాట్లాడుతూ జగ్గంపేట డ్రైవర్స్ కాలనీలో పట్టాలు రద్దు చేయమని,మీకు ఎటువంటి భయము వద్దని, అపోహాలు నమ్మవద్దని, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారు ప్రజల వైపు ఉండి డ్రైవర్స్ కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తారని అన్నారు. ఈ విషయంపై కర్ణాకుల మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకులు ఈ మాటలు చెప్పడం చాలా ఆనందమని హర్షం వ్యక్తం చేశారు.అలాగే డ్రైవర్స్ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకు, మొదలగు మౌలిక వసతులు కల్పించి, వారి అభివృద్ధికి తోడ్పడతారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.సతీష్, డ్రైవర్స్ కాలనీ వాసులు బాబ్జి, మణికుమారి, తాతాజీ, బోరా సత్తిబాబు, రాజు, కూటమి ప్రభుత్వ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలవరంప్రాజెక్టు పూర్తి కావస్తుంది!!..

### నిర్వాసితులు ఏంపాపం చేశారు..



వి.ఆర్.పురం,ఏప్రిల్9(నేటి శుభోదయ ప్రతినిధి)పోలవరం ప్రాజెక్టు పూర్తి కావస్తుంది నిర్వాసితులు ఏంపాపం చేశారు?రోజుకో కారణం చూపుతున్నారని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం.వి.ఆర్.పురం,మండల నిర్వాసితులపక్షాన తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ఆధ్వర్యంలో విజయవాడ ఆర్&ఆర్ కమిషనర్ ప్రశాంతి,కలిసిరామవరం104,వి.ఆర్.పురం,బి.సి కాలనీ209,ఇళ్లను పేపరునోటిఫికేషన్ ఇవ్వాలని వినతి పత్రము ఇవ్వడం జరిగిందని తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ఈ సందర్భంగా వివరించారు.ఆర్&ఆర్ కమిషనర్ ప్రశాంతి, పరిశీలించి వెంటనే పేపర్ నోటిఫికేషన్ విడుదల చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఈకార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్యప్రకాష్ రావు,బూత్ కన్వీనర్ శీలం కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు బింగి విష్ణు మూర్తి, కృపారావు,బొడ్డు శంకర్,కోట్ల శ్రీనివాస్, తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## అన్నవరం దేవస్థానం పాలకవర్గంలో సూర్య భాస్కరం సిరిపురంలో ఘన సత్కారం



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు ఏప్రిల్ 09 నేటి శుభోదయ:ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధనేకుల వీరభద్రం సతీమణి శ్రీమతి సూర్య భాస్కరం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం పాలకవర్గ సభ్యురాలిగా నియమితులైన సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు ఈ నియామకాన్ని గర్వకారణంగా భావిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ బీసీ నాయకుడు దొడ్డి శ్రీనివాస్ సూర్య భాస్కరంని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం (ఫ్లవర్ బొకే) అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ నియామకం గ్రామానికి మంచి గుర్తింపు తీసుకొచ్చిందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, సూర్య భాస్కరం నియామకం కేవలం వ్యక్తిగత గౌరవమే కాకుండా, సిరిపురం గ్రామానికి వచ్చిన పెద్ద గుర్తింపని పేర్కొన్నారు. దేవస్థానం పాలకవర్గంలో ఆమె చేరడం ద్వారా భక్తుల సమస్యలు మరింత సమర్థవంతంగా పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, పారదర్శకమైన సేవలు అందించడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "సత్యనారాయణ స్వామి దేవస్థానం దేశవ్యాప్తంగా పేరుపొందిన పవిత్రక్షేత్రం. ఇలాంటి ప్రతిష్ఠాత్మక స్థలంలో మన గ్రామానికి చెందిన మహిళకు బాధ్యతలు రావడం గర్వకారణం. సూర్య భాస్కరం నిబద్ధతతో, నిజాయితీతో పనిచేస్తూ భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలని కోరుకుంటున్నాం. దేవస్థానం అభివృద్ధికి కొత్త దిశగా ఆలోచనలు తీసుకురావాలని, భక్తులకు సౌకర్యాలు మరింత విస్తరించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, మహిళలకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజానికి సేవ చేయాలని, సూర్య భాస్కరం నియామకం ఇతర మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి, సామాజిక సేవకు ఆమె ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కింగ్‌సాల వీరబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు ధనేకుల అదృష్టదీపుడు, చిలకమర్తి ఆదినారాయణ, ధనేకుల కృష్ణ, అత్తి పెదకాపు, అత్తి భద్రరావు, పంచాయతీ సిబ్బంది సాగి సూరిబాబు మరియు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సూర్య భాస్కరంకి శుభాకాంక్షలు తెలిపారు. మొత్తంగా ఈ నియామకం సిరిపురం గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతూ, భవిష్యత్తులో సూర్య భాస్కరం దేవస్థానం అభివృద్ధితో పాటు భక్తులకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రు. 9లక్షల 36వేల పత్రాల పంపిణి

**– రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్**



పెనమలూరు, ఏప్రిల్ 9 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) పెనమలూరు నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 7 గురికి 9 లక్ష 36 వేల రూపాయలు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేసిన ఎల్. ఓ. సి పత్రాలను పంపిణీ చేసినట్టు రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంటి శివరాంప్రసాద్ గౌడ్ తెలిపారు. గురువారం పోరంకి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆదేశాల మేరకు పత్రాలను పంపిణి చేసిన అనంతరం మాట్లాడుతూ పేదవాడికి ఖరీదైన, నాణ్యమైన వైద్యం అందాలని దృఢశంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకం పేదవారికి వరంలా మారిందన్నారు. పేదవాడు ఎటువంటి వైద్యమైనా ఉచితంగా ప్రైవేట్ ఆస్పత్రిలో చేపించుకునే అవకాశం చంద్రబాబు కల్పించారన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు ఖరీదైన వైద్యం చేపించుకుంటానికి భయపడే రోజులు పోయాయి అన్నారు. శాసనసభ్యులు బోడే ప్రసాద్ నియోజకవర్గంలో ప్రతి పేద,మధ్యతరగతి కుటుంబాలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ ప్రభుత్వము నుండి అందవలసిన ఎటువంటి సహాయ సహకారాలు అయినా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందించడంలో ముందు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్ పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్ బిసి సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు మరీదు దాసు బొంగరాల అబ్రహం మొక్కపాటి శ్రీనివాస్ మరియు కుటమి నాయకులు పాల్గొన్నారు.

## విప్పర్తి హరీష్ కు సేవారత్నఅవార్డు ప్రధానము




అంబేద్కర్ కోన సీమ జిల్లా పి గన్నవరం మండలం నడి గాడి కి చెందిన సమాజసేవకుడు ఆపద బాందవ న్ ట్రస్ట్ డైరెక్టర్ శ్రీ విప్పర్తి హరీష్ పి గన్నవరం లో గురువారం కోన సీమ సూర్య గ్లోబల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం జరిగింది డా సూర్య ప్రకాష్ డా శివ కుమార్ డా రవి తేజరోగుల కు వైద్యం చేసి మందులు ఇచ్చి న్నారు అనంతరం సంఘసేవకుడు విప్పర్తి హరీష్ కు అంబేద్కర్ సాహితి సమితి చైర్మన్ డా నేలపూడి రామకృష్ణ కవి సమాజసేవ చేసే గొప్ప వ్యక్తులకు ఇచ్చే సేవా రత్నఅవార్డు ను ట్రస్ట్ మెంబర్స్ చేతులు మీద గాప్రదానం చేసి న్నారు శాలువ జ్ఞాపికతో సత్కారం చేసి న్నారు సేవరత్నఅవార్డు పొందిన హరీష్ ను పలువురు అభినందనలు తెల్పి న్నారు

## ప్రేమ వివాహం తర్వాత వేధింపులు
## యువతి ఆత్మహత్య కేసులో ముగ్గురు అరెస్ట్

కాకినాడ జిల్లా, జగ్గంపేట ఏప్రిల్ 09 నేటి శుభోదయ:గండేపల్లి మండలం ఎల్లమిల్లి గ్రామానికి చెందిన జుత్తుక స్వర్ణకుమారి (19) అనే యువతి ఆత్మహత్య కేసులో పోలీసులు కీలక చర్యలు చేపట్టారు.రెండు సంవత్సరాల క్రితం రంగంపేట మండలం ముకుందవరం గ్రామానికి చెందిన మందనక్క ప్రసాద్ కుమార్‌తో ప్రేమ వివాహం జరిగినట్లు సమాచారం. వివాహం అనంతరం భర్త ప్రసాద్ కుమార్, అత్త బుజ్జమ్మ, చిన్న మామ అబ్బులు కలిసి ఆమెను వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో 07-04-2026న మృతురాలు తన తల్లి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, 09-04-2026న ముద్దాయిలు ప్రసాద్ కుమార్, బుజ్జమ్మ, అబ్బులను అరెస్ట్ చేశారు.అనంతరం ఎస్సై ఖ.ఎ. శివ నాగబాబు ఆధ్వర్యంలో నిందితులను పెద్దాపురం కోర్టులో హాజరు పరచినట్లు పోలీసులు తెలిపారు.

## అపరిచితులను నమ్మవద్దు విద్యార్థినులకు ఎస్సై సూచనలు



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఏప్రిల్ 09 నేటి శుభోదయ: జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలోని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు పాఠశాలను సందర్శించి బాలికలకు కీలక సూచనలు చేశారు. 6, 7, 8, 9 తరగతుల్లో చదువుతున్న విద్యార్థినులతో మాట్లాడిన ఎస్సై, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా "నీ తల్లిదండ్రులు పంపించారు, ఇంటికి రా" అని చెప్పినా నమ్మవద్దని సూచించారు. అలాగే తెలియని వ్యక్తులు మిఠాయిలు, చాక్లెట్లు, బిస్కెట్లు ఇచ్చినా తీసుకోవద్దని చెప్పారు. ఇలాంటి సందర్భాల్లో వెంటనే పాఠశాల ఉపాధ్యాయులకు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థినులకు సూచించారు. విద్యార్థినుల భద్రత కోసం ఈ సూచనలు పాటించడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు.

## రాజానగరం నియోజకవర్గం బూరుగుపూడిలో ‘పీ.ఎం. సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన‘ పథకం ప్రారంభం

**– ‘అద్భుత పథకం సద్వినియోగం చేసుకోండి..‘–**
**ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ‘రుడా‘ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరిల విజ్ఞప్తి..**





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.)తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం బురుగుపూడి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం ‘పీ.ఎం. సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన‘ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలతో ప్రారంభమైన ఈ పథకాన్ని, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, డాక్టర్ అడపా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ...ఈ పథకంలో ముఖ్యంగా ఎస్.సి.,ఎస్.టి. విద్యుత్ వినియోగదారులకు ఉచిత సోలార్ విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడతలో 2,883 సోలార్ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా బీసీ,ఓసి సోదరులు కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

### ‘రుడా‘ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ..

ఈ కార్యక్రమం ‘యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ మోడ్‘ విధానంలో అమలు చేయబడుతుందన్నారు. దీని ద్వారా లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థల సమన్వయంతో సోలార్ వ్యవస్థలను సమర్థవంతంగా అమర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తనకాల నాగేశ్వరరావు, కంటే నాగ కేశవరావు, ఎంపీడీవో అశోక్ కుమార్, ఎమ్మార్వో సుగుణ, ఎన్డీయే కూటమి నాయకులు, ఎస్.సి., ఎస్.టి. లబ్ధిదారులు, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి నేతన్నకూ ‘ఉచిత విద్యుత్‘ అందాల్సిందే

**–రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**
**ఉచిత విద్యుత్ తో నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు**
**–మగ్గం నేతన్నలకు నెలకు రూ.720 లు, మరమగ్గం నేతన్నలకు రూ.1,860లు ఆదా**
**–ఈ నెల 15వ వరకు ఉచిత విద్యుత్ పథకానికి దరఖాస్తుల స్వీకరణకు గడువు**
**–చేనేత, జౌళి శాఖ, విద్యుత్ అధికారుల సమన్వయ సమావేశంలో మంత్రి సవిత**
**–పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా ప్రజలు పట్టించుకోరు**
**–జగన్ పై మంత్రి సవిత విసుర్లు**




విజయవాడ, ఏప్రిల్ 9 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) అర్హులైన ప్రతి నేతన్నకూ ఉచిత విద్యుత్ ఫలాలు అందించాల్సిందేనని, ఇందుకు విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ .సవిత స్పష్టం చేశారు. చేనేతల్లో ఉచిత విద్యుత్ పథకంపై అవగాహన కల్పించడానికి గ్రామ స్థాయిల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 15వ తేదీలోగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు గడువుగా పేర్కొన్నారు. విజయవాడలోని ఓ హోటల్ లో విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారుల సమన్వయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ చేనేతల కష్టాలను స్వయంగా చూశారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి సైతం చేనేత కష్టాలపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. అందుకే, అధికారంలోకి కూటమి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామని ఆనాడు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎన్నికల హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని రూ.150 కోట్ల వ్యయంతో ఈ నెల ఒకటో తేదీ నుంచి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గంపై నేతన్నలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, మరమగ్గం నేతన్నలకు రూ.1,860లు ఆదా అవుతుందన్నారు.

### ఈ నెల 15లోగా దరఖాస్తులకు గడువు

విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారులు సమన్వయంతో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని మంత్రి సవిత సూచించారు. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి, లబ్ధిదారులను గుర్తించి, వారితో దరఖాస్తు చేయించాలన్నారు. ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తులకు ఆఖరు గడువు అని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపిక నిర్లక్ష్యం చూపొద్దని, పొరపాట్లు జరిగితే ఆయా జిల్లాల డీవోలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు. ప్రభుత్వానికి, లబ్ధిదారులకు చేనేత, జౌళి శాఖాధికారులు వారధిగా ఉండాలన్నారు. చేనేతలకు మేలు చేయాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఇప్పటికే చేనేతలకు లబ్ధి కలిగించేలా వ్యక్తిగత పథకాలు ప్రారంభించామన్నారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ, చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, విద్యుత్ శాఖాధికారులు, వివిధ జిల్లాలకు చెందిన చేనేత, జౌళి శాఖకు చెందని ఏడీలు, డీవోలు పాల్గొన్నారు.

### సినిమా చూపేంత సీన్ జగన్ కు లేదు.

విలేకరుల అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత స్పందిస్తూ, సీఎం చంద్రబాబుకు సినిమా చూపేంత సీన్ లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. పాదయాత్ర కాకపోతే జగన్ పొర్లు దండాలు చేసుకోవాలని సూచించారు. ఆయన్ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రతిపక్షంలో అమరావతికి అంగీకరించారని, తరవాత మూడు ముక్కలాట ఆడారని, ఇప్పుడు మావిగన్ అంటూ మరో డ్రామాకు తెరతీశారని మండిపడ్డారు. అమరావతి ప్రాంత రైతులను, మహిళలను జగన్ తీవ్ర ఇబ్బందుల పాల్జేశారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా జగన్, ఆయన బ్యాచ్ ఎన్నో కుట్రలు పన్నారని మంత్రి సవిత మండిపడ్డారు.

## పెనమలూరు నియోజకవర్గంలో అభివృద్ధి చూసి ఓర్వలేని వైసిపీ ఇంచార్జ్ దేవభక్తుని చక్రవర్తికి మతిభ్రమించి మాట్లాడుతున్నారు

**–కూటమి నాయకులు ఏద్దేవా**




పెనమలూరు, ఏప్రిల్ 9 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) పెనమలూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేని వైసిపీ ఇంచార్జ్ దేవభక్తుని చక్రవర్తికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని కూటమి నాయకులు అన్నారు.గురువారం పెనమలూరు నియోజకవర్గంలోని పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండా ప్రవీణ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు వల్లే నరసింహారావు, అబ్బురం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాడిగడప మున్సిపాలిటీలో ముఖ్యంగా కానూరు గ్రామంలో వేల కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధిని కళ్ళుండి చూడలేని కబోదు లాగా దేవ భక్తిని చక్రవర్తి మాటలు ఉన్నాయన్నారు. దేవ భక్తుని చక్రవర్తి విలేకరుల సమావేశంలో మాట్లాడిన తీరు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. తాడిగడప మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక సదుపాయాల రూపంలో అత్యవసర సమయాల్లో అనుమతులు రాకపోయినా త్రాగునీరు కానీ మురుగు కాలువలకు పారుదల నిమిత్తం గాని సొంత నిధులు లేదా కాంట్రాక్టర్లను రిక్వెస్ట్ చేసి ప్రజలకు ఉపయోగపడేలా నూతన నిర్మాణాలు చేపడతా ఉంటే, అవినీతి, ఆక్రమం జరిగిపోతుంది అంటూ అభివృద్ధిని అడ్డుకోవటానికి ప్రయత్నం చేస్తున్నటువంటి విధానం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం ప్రజలకి అందిస్తూ ప్రజల యొక్క హర్షద్వానాలకు పాత్రులుగా ఉంటే, ప్రతిపక్ష నేత ప్రతిపక్ష హోదా లేని నేత జగన్మోహన్ రెడ్డి అమరావతిపై కక్ష సాధింపు ధోరణిలో 2014-19 సమయంలో ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధిని నిర్వీర్యం చేస్తూ 2019- 24 పాలన పట్ల ప్రజల అభిప్రాయం వైసిపి 151 స్థానాల నుండి 11 స్థానాలకి పరిమితం చేసిందంటే వైసీపీ పట్ల నాయకుడు జగన్మోహన్ రెడ్డి పట్ల అభిప్రాయాన్ని తేటతెల్లనం చేస్తుందటంలో అతిశయోక్తి లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గుంటల రోడ్లన్నీ పోర్చడానికి 3000 కోట్ల రూపాయల నిధులు ఖర్చుపెట్టిన అటువంటి విషయాన్ని ప్రజలందరూ కూడా రోజువారి ప్రయాణంలో గుర్తు చేసుకుంటూ ఉన్నారు. పేదవారికి వృద్ధులు వితంతువులు వికలాంగులకి 33 వేల కోట్ల రూపాయల డబ్బులు ఖర్చు పెట్టి ప్రతినెల 3000 రూపాయలు ఇవ్వటానికి ఐదు సంవత్సరాలు గడిపిన జగన్మోహన్ రెడ్డికి బుద్ధి వచ్చేలా ఏకబిగిన 4000 రూపాయలు పెన్షన్ ని అందచేస్తున్నామన్నారు. అధికారంలో రాకముందు మూడు నెలల ముందు ఇచ్చిన మాటకి కట్టుబడి 4000 రూపాయలకి మూడు వేలు కలిపి 7000 ఇచ్చినటువంటి ఘనత కూటమి ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పెనమలూరు నియోజకవర్గ వ్యాప్తంగా 200 కోట్ల రూపాయల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి తాడిగడప మున్సిపాలిటీలో సైతం ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తా ఉంటే, వైసీపీ ఇంచార్జ్ చక్రవర్తి మింగుడు పడటం లేదన్నారు. తాడిగడప మున్సిపాలిటీలో రెండు రోజుల క్రితం 105 కోట్లతో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేస్తే 105 కోట్లు అనే మాటను తట్టుకోలేని చక్రవర్తి మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో పెనమలూరు నియోజకవర్గం గన్నవరం నియోజకవర్గం తూర్పు నియోజకవర్గం మూడు నియోజకవర్గాలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ రోడ్లను అభివృద్ధి సహకారం దిశగా శంకుస్థాపన చేస్తే ప్రజలందరూ వేలాదిగా శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నాయకత్వాన్ని బలపరచడాన్ని చూసి ఈ వైసీపీ నాయకత్వానికి కళ్ళు నీరు కారుకుంటూ గుండె చెరువైపోయి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఎద్దేవా చేశారు.తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి ఓట్ల శాతం కనుమరుగయ్యే పరిస్థితి ఉందని, తాడిగడప మున్సిపాలిటీ ప్రజలందరూ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరిచేలా ఉన్నారు అన్న విషయానికి తట్టుకోలేక ఈ రకమైనటువంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు.డ్రైను నిర్మాణం గానీ, త్రాగునీటి అవసరాలకు చేస్తున్న పనులు గాని ఒకటి ఆర పరిపాలన అనుమతులు రాకపోయినా చేసి ఉండొచ్చు, ప్రజల సంక్షేమం ప్రజలకు అభివృద్ధి అందించే క్రమంలో తన సొంత నిధులు అయినా సరే నష్టపోతానికి సిద్ధపడిన సరే పని చేయడానికి ముందుండే నాయకుడు బోడె ప్రసాద్ అన్నారు. ఆయన నాయకత్వాన్ని కూటమి పార్టీలే కాక ప్రజలందరూ కూడా ఏకపక్షంగా ఆహ్వానిస్తున్నారు. అటువంటి నాయకుడిని అనాలోచితంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ ఏక వచనంతో మాట్లాడటం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నోరు అదుపులో పెట్టుకోమని హెచ్చరిస్తున్నామన్నారు.కూటమి నాయకత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క సూచనల మేరకు మా ఆవేశం గొంతు దాటి బయటికి రావటం లేదు. మా చేతలో నియంత్రణలో ఉంటున్నాయి కాబట్టి హద్దులు మీరు ప్రవర్తించవద్దని హెచ్చరించారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి

-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం.



గుడివాడ, ఏప్రిల్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని శుద్ధి చేసే విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హెచ్చరించారు. ప్రజావేదికలో పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రా వాటర్, ఫిల్టర్ చేసిన నీటి నమూనాలను ఎమ్మెల్యే వెనిగండ్లకు చూపించారు.పరిశీలించిన ఎమ్మెల్యే వెనిగండ్ల పంచాయతీ రాజ్ అధికారుల పనితీరు పట్ల ఆసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 70 శాతం గ్రామాల్లో రక్షిత మంచి నీటి పథకాల ద్వారా సరఫరా అవుతున్న నీరు కనీసం అవసరాలకు సైతం పనికి రాని విధంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారన్నారు. ఆర్ డబ్ల్యూఎస్ ద్వారా రక్షిత మంచినీటి పథకాలకు నిధులు ఇస్తున్నా, వాటిని సరిగ్గా వినియోగించుకోలేని దుస్థితి నెలకొందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మంచినీటి సరఫరా చేసే సమయంలో సచివాలయ ఇంజనీరింగ్ కార్యదర్శులు ఉండటం లేదని, ట్యాంకు ఆపరేటర్లు నీటిని శుద్ధి చేయకుండానే సరఫరా చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. ఎంపీడీ వోలు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని, సమస్యను పరిష్కరించా లని ఎమ్మెల్యే ఆదేశించారు.ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,ఎంపీడీ వోలు బి.వై విష్ణుప్రసాద్, నాగమల్లే శ్వరీ, ఇమ్రాన్, పబ్లిక్ హెల్త్ ఐజు సత్య పాండురంగారావు,ాజు దిలీప్ కుమార్, మెగా ఇంజనీరింగ్ సురేష్,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈలు పాల్గొన్నారు.

## గుడిమల్లం శ్రీ ఆనందవల్లీ సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం మహా కుంభాభిషేకానికి యార్లగడ్డ వెంకట్రావుకు ఆహ్వానం



గన్నవరం, ఏప్రిల్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లంలోని శ్రీ ఆనందవల్లీ సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానంలో జరగనున్న మహా కుంభాభిషేక మహోత్సవానికి సంబంధించి ఆలయ కమిటీ ప్రతినిధులు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఏప్రిల్ 19 నుండి 23 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవంలో ప్రధాన ఘట్టమైన మహా కుంభాభిషేకం ఏప్రిల్ 23వ తేదీ గురువారం ఉదయం 7:30 నుండి 8:30 గంటల మధ్య వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు వంశీ కృష్ణ శర్మ, కార్యనిర్వహణాధికారి కోటి రామచంద్రారెడ్డి మరియు బోర్డు సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. భారతదేశంలోనే అత్యంత ప్రాచీన శివాలయాలలో ఒకటిగా పేరుగాంచిన ఈ ఆలయం ప్రస్తుతం కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉంది. ఆలయంలో నిర్వహించే ధార్మిక కార్యక్రమాలపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గతంలో శాసనసభలో ప్రత్యేకంగా ప్రస్తావించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పురావస్తు శాఖ నిబంధనల ప్రకారం మూలవిరాట్ శివలింగానికి రోజుకు ఒక్కసారే అభిషేకం నిర్వహిస్తుండగా, ఆగమ శాస్త్రం ప్రకారం రోజుకు రెండు పూటలా అభిషేకం జరిగేలా చర్యలు తీసుకోవాలని యార్లగడ్డ అసెంబ్లీ వేదికగా కోరారు. ఆలయ ప్రాముఖ్యతను గుర్తించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు ఆలయ ప్రధాన అర్చకులు మరియు బోర్డు సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ మహా క్రతువులో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో రామాలయ నిర్మాణానికి స్థలం కేటాయింపు



గన్నవరం, ఏప్రిల్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం మండలం కేసరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకట నరసింహపురం కాలనీ గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరింది. కాలనీలో రామాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ను కలిసి గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. గ్రామస్తుల విన్నపంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టించారు. ఆయన ఆదేశాలతో తహశీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. పరిశీలనలో వెంకట నరసింహపురం కాలనీలోని ఎల్పీ నంబర్-7లో మొత్తం 0.65 సెంట్ల భూమి ప్రభుత్వ గ్రామ కంఠంగా నమోదై ఉన్నట్లు గుర్తించారు. ఇందులో ఇప్పటికే కొంత భాగంలో గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్ నిర్మాణాలకు భూమి వినియోగంలో ఉన్నట్లు అధికారులు గుర్తించి మిగిలిన ఖాళీ భూమిని పరిశీలించిన అనంతరం, అందులో 0.05 సెంట్ల విస్తీర్ణాన్ని రామాలయ నిర్మాణానికి అనుకూలంగా గుర్తించి అధికారికంగా కేటాయించారు. ఈ స్థలం తూర్పు వైపున 40 అడుగుల పంచాయతీ బజారు, దక్షిణం వైపున 18 అడుగుల రహదారి కలిగి ఉండటంతో ఆలయ నిర్మాణానికి అనువుగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో త్వరితగతిన స్థలం కేటాయింపునకు చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## మెరుగైన వైద్య సేవలను ప్రోత్సహిస్తు మేము సైతం అంటున్న దాతలు




పులిచెర్ల, ఏప్రిల్ 9,(నేటి శుభోదయ) :పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న ఆరోగ్య సేవల పట్ల సంతృప్తి చెంది, సిబ్బందిని ప్రోత్సహిస్తు త్వరలో ప్రారంభం కానున్న నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల మెరుగైన వైద్య సేవల కొరకు . దాతలు ముందుకొస్తున్నారని వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎర్రపాపిరెడ్డి గారి పల్లె వాస్తవ్యులు మూరే శ్రీనాథరెడ్డి సుమారు 45 వేల రూపాయలు విలువైన రెండు పెద్ద ఆక్సిజన్ సిలండర్లు, సంబంధిత పరికరాలు అందజేసినట్లు వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఇంకా అరవవాండ్ల పల్లె వాస్తవ్యులు సూరినేని సుబ్రమణ్యం నాయుడు సుమారు 25 వేల రూపాయలు విలువైన రెండు పేషంట్ మానిటర్లు, ఆసుపత్రి అభివృద్ధి కొరకు శ్రీనివాసులు 25 వేల రూపాయలు, కొత్తపేట నివాసి రాజానాయుడు వారి దర్మపత్ని కీర్తిశేషురాలు రెడ్డెమ్మ గారి జ్ఞాపకార్థం 13 వేల రూపాయలు, గడ్డం వారి పల్లె వాస్తవ్యులు సుధాకర్ రెడ్డి పది వేల రూపాయలు, యల్లంపల్లె నివాసి మర్రిపాడు చౌడప్ప వెయ్యి రూపాయలు అందజేసినట్లు తెలిపారు. దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ అపర్ణ, పబ్లిక్ హెల్త్ నర్స్ శ్రీదేవి, ఆరోగ్య విస్తరణాధికారి చంద్రయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు ప్రమీల, పురుషోత్తం మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం

పులిచెర్ల, ఏప్రిల్ 9,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఈనెల 12వ తేదీ. గురుకుల పాఠశాల ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ప్రిన్సిపాల్ రాధా రాణి తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో ఐదో తరగతి ప్రవేశం కోసం 72 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాస్తున్నారని తెలిపారు. పరీక్ష ఈ నెల 12వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తారు. హాల్ టికెట్లను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవాలని, పరీక్ష కేంద్రానికి పరీక్షకు అరగంట ముందు హాజరుకావాలని ప్రిన్సిపాల్ రాధా రాణి తెలిపారు.

## ఎవరిని విధ్వంసం చేస్తారు...రాష్ట్రాన్నా ప్రజలనా

-ఫ్లెక్సీలపై ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు




అమరావతి, ఏప్రిల్ 9 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సామాజిక మాధ్యమాల పోస్టింగ్లపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2029లో మీరు చేసే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నట్లు ఫ్లెక్సీలు పెడతారా? అంటూ ఘాటుగా ప్రశ్నించింది. ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటే ఎంత ధైర్యం ఉండాలి? అని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరిని విధ్వంసం చేస్తారు. రాష్ట్రాన్నా? రాష్ట్ర ప్రజలనా? అని ప్రశ్నించింది."సీఎంను అవమానించడమంటే 5 కోట్ల ఆంధ్రులను అవమానించడం కాదా? వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడుతారా? అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరిచ్చారు? వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి పునరావృతం అయ్యేదే కాదు. కోర్టులు, చట్టమంటే భయం కలిగేలా పోలీసుల చర్యలు ఉండాలి. పోలీసులు కఠినంగా ఉంటే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం ఎలా వస్తోంది? అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారు" అని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది. వైకాపా సోషల్ మీడియా పూర్వ ఇన్చార్జ్ సజ్జల భార్గవరెడ్డి పిటిషన్పై హైకోర్టు విచారించింది. ఈ కేసులో హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేస్తూ ఉన్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

## భక్తుల సౌకర్యార్థం ఇంద్రకీలాద్రిపై చల్లని మజ్జిగ, తాగునీటి పంపిణీ

దాతలు ముందుకు రావాలి. ఈ.ఓ పిలుపు




విజయవాడ, ఏప్రిల్ 9 (నేటి శుభోదయ):- ఎండల తీవ్రత దృష్ట్యా ఇంద్రకీలాద్రికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ.ఓ వి.కె. శీనానాయక్ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. వేసవి కాలం ముగిసే వరకు భక్తులకు ఎండ వేడి నుండి ఉపశమనం కలిగించేలా ఉచిత తాగునీరు, మజ్జిగ పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. భక్తుల దాహార్తిని తీర్చడానికి ప్రతిరోజూ కొండపై ఉచిత తాగునీటి సదుపాయం కల్పించారు. ఉగాది నుండి జూన్ 15వ తేదీ వరకు నిరంతరాయంగా మజ్జిగ పంపిణీ జరుగుతుందని, సాధారణ రోజుల్లో ప్రతిరోజూ 2000 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తారు. భక్తుల రద్దీని బట్టి శుక్ర, శని, ఆదివారాల్లో 5000 మజ్జిగ ప్యాకెట్లు లేదా అంతకంటే ఎక్కువ పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేశా మని ఈఓ తెలిపారు. ఈ పుణ్యకార్యంలో భాగస్వాములు కావాలనుకునే దాతలు రోజుకు కేవలం రూ. 650/- చెల్లించి రశీదు పొంది ఈ పథకానికి విరాళం అందించవచ్చని అన్నారు. దాతలు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి ఈ సేవా కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఈఓ విజ్ఞప్తి చేశారు.

## హెచ్.బి కాలనీలో అన్న క్యాంటీన్‌పై కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకస్మిక తనిఖీ




విజయవాడ, ఏప్రిల్ 9 (నేటి శుభోదయ):- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ జి. లక్ష్మీశ గురువారం ఉదయం విజయవాడలోని హెచ్ బి కాలనీలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా క్యాంటీన్‌కు వచ్చే ప్రజలతో నేరుగా మాట్లాడి, అందిస్తున్న ఆహారంలో నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ, మరియు మౌలిక సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలకు అందిస్తున్న సేవలు మెరుగ్గా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. క్యాంటీన్ వెలుపల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులను వినియోగించడం గమనించిన కలెక్టర్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి హానికరమని, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. పర్యావరణహితమైన ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగిస్తూ మజ్జిగ పంపిణీ చేయాలని సూచించారు.అనంతరం క్యాంటీన్ పక్కనున్న పార్కులో జరుగుతున్న నిర్వహణ పనులను కూడా పరిశీలించారు. పార్కు నిర్వహణకు ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు, వారు ప్రతిరోజూ ఏ సమయాల్లో హాజరవుతారు వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్కు శుభ్రత, నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు.

## పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నాం

: వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, ఏప్రిల్ 9 (నేటి శుభోదయ):- నగరంలోని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణము కల్పిస్తున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా స్వాతి రోడ్డు కుండల బజార్, హెచ్. బి కాలనీ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పార్క్ నిర్వాహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవికాలంలో స్కూల్ పిల్లలకు సెలవులు ఉంటాయి కాబట్టి వారికి ఆడుకోవటానికి పార్కులను అనుగుణంగా, అందంగా, ఆహ్లాదకరంగా ఉండేటట్టు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నగర ప్రజలు వారి కుటుంబాలతో సాయంత్రం సమయాల్లో సేద తీరేందుకు పార్కులను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నగరంలోని ప్రతి పార్కులో ఎటువంటి మరమ్మతులు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ మిస్ట్‌తో కాలుష్యం కట్టడి!

- నగరంలో వాయు నాణ్యత మెరుగుదలకు వీఎంసీ వినూత్న చర్యలు- కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ



విజయవాడ, ఏప్రిల్ 9 (నేటి శుభోదయ):- విజయవాడ నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు వినూత్న చర్యగా డ్రోన్ల ద్వారా నీటి తుంపర్లు (మిస్ట్) వెదజల్లే కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గురువారం ఉదయం మహాత్మా గాంధీ రోడ్, అంబేద్కర్ స్మృతి వనం వద్ద ఈ కార్యక్రమాన్ని వీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు వీఎంసీ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే మిస్ట్ వాహనాల ద్వారా ప్రతిరోజూ నీటి తుంపర్లు వెదజల్లుతున్నామని, ఇప్పుడు డ్రోన్ల వినియోగంతో ముఖ్య కూడళ్లు, అధిక రద్దీ గల ప్రాంతాల్లో మరింత సమర్థవంతంగా మిస్ట్‌ను విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. డ్రోన్ల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాన్ని కవర్ చేయగలమని, దీంతో వాయు కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా ప్రజల ఆరోగ్య రక్షణకు తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. అన్నపూర్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## మరణం లేని మహనీయుడు అన్న ఎన్టీఆర్

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



విజయవాడ, ఏప్రిల్ 9 (నేటి శుభోదయ):- మరణం లేని మహనీయుడు అన్న ఎన్టీఆర్ అని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.మైలవరంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. వసంత కృష్ణప్రసాదు చేత భారీ కేకును అభిమానులు కట్ చేయించారు. భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా జిల్లా పరిషత్తు హైస్కూలు వద్ద నుంచి తారకరామ నగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తో పాటు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గద్దె అనూరాధ , మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి ఉండవల్లి శ్రీదేవి, పాల్గొన్నారు. జోహార్ ఎన్టీఆర్, జై టీడీపీ, జై చంద్రబాబు అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "సంక్షేమ పథకాల అమలుకు ఆద్యుడు అన్న ఎన్టీఆర్. పేదల అభ్యున్నతికి అన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే వివిధ రాష్ట్రాలకు మార్గదర్శనమయ్యాయి. ప్రస్తుతం పేదలకు రూ.4 నుంచి 15 వేల వరకు లభిస్తున్న పింఛన్ పథకాన్ని ప్రవేశ పెట్టింది అన్న ఎన్టీఆర్. పేదలకు పింఛన్ పథకం అన్న ఎన్టీఆర్ ఆలోచనల్లో నుంచి ఉద్భవించినదే. సీఎం చంద్రబాబు , మంత్రి లోకేష్ ఆయన ఆశయాలు పుణికి పుచ్చుకుని తెలుగుదేశం పార్టీని నడిపిస్తున్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ప్రజలకు సేవలు అందిస్తోంది. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అన్న ఎన్టీఆర్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అన్న ఎన్టీఆర్ ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా ఆయన చెరగని ముద్ర వేసుకున్నారు. అమరావతి రాజధాని ఆంధ్రుల కల. సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం కృషితో చట్టబద్ధత లభించింది. ఏబీన్ రాధాకృష్ణ ఏమి తప్పు మాట్లాడలేదు. జగన్మోహన్ రెడ్డి చెప్పిన 'మావిగన్' నుంచి దృష్టి మరల్చడానికి సిగ్గులేకుండా పత్రికా కార్యాలయంపై దాడులు చేస్తున్నారు. బ్లూ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నీలిమీడియాను బహిష్కరించండి. అమరావతికి మద్దతు ఇవ్వని వైసీపీని భూస్థాపితం చేయండి. " అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతలపాటి బాలకొటేశ్వరరావు (బాల) , తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ భూమి- మీ హక్కు కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు పట్టా పాస్ పుస్తకాలను అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం-నేటి శుభోదయ.: గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా లబ్ధిదారులకు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ముందుగా పార్టీ శ్రేణులు నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఘన స్వాగతం పలికారు.రూ.36 లక్షల రూపాయల వ్యయం తో కూడిన వెల్ నెస్ సెంటర్ కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను, డ్రైనేజీ లను ఎమ్మెల్యే నెహ్రూ ప్రారంభించారు.ఆస్తి ప్రజలది అయితే జగన్మోహన్ రెడ్డి బొమ్మ ముద్రించుకోవడం హాస్యాస్పదమన్నారు. బావి భావితరాల వారు భూమిని త్రవ్వినప్పుడు ఆ భూమిలో జగన్మోహన్ రెడ్డి బొమ్మతో కూడిన రాతి పలకలు బయటపడే విధంగా జగన్మోహన్ రెడ్డి అత్యాశకు పోయాడని అందుకే ప్రజలు జగన్మోహన్ రెడ్డిని అసహ్యించుకున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.భవిష్యత్తు లో మీ భూమి హక్కును ఎవరూ తారుమారు చేయలేని విధంగా అత్యంత పారదర్శకంగా అవినీతి లేకుండా కూటమి ప్రభుత్వం కొత్త పట్టాదార్ పాసు పుస్తకాలను అందిస్తున్నామని తెలిపారు.ప్రజలు, దేశం మెచ్చిన అమరావతిని ఎవరూ కదిలించలేరని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలను దూషించడం తగదు



పులిచెర్ల, ఏప్రిల్ 9,(నేటి శుభోదయ) :మహిళలను దూషించడం తగదని ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి అన్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ వ్యాఖ్యలకు నిరసనగా వైసిపి నాయకులు కార్యకర్తలు నిరసన తెలిపి కల్లూరు ఎస్సై వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పులిచెర్ల మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆకలితో ఉన్న నిరుపేదలకు ఆహారం అందించడం మానవీయమైన సేవ

### తెదేపా యువనాయకుడు బోండా సిద్దార్థ



విజయవాడ, ఏప్రిల్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నిరుపేదలకు అన్నదానం చేసి ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ఎంతో మానవీయమైన సేవగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బొండా సిద్ధార్థ అన్నారు. గురువారం గాంధీనగర్ ప్రభుత్వ వైద్యశాలలో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ ప్రభుత్వం ఆసుపత్రి సమీపంలో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానం కార్యక్రమాన్ని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు, గత దాదాపు సంవత్సరం కాలంగా నిరంతరం కొనసాగుతున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ సుమారు 500 మందికి పైగా భోజనం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అన్నదానంలో భాగంగా అందించే ఆహారాన్ని ట్రస్ట్ సభ్యులు తమ ఇళ్లలో స్వయంగా తయారు చేసి, హోంలీ ఫుడ్‌గా అందరికీ అందించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తెచ్చిందన్నారు. అవసరంలో ఉన్నవారికి ప్రేమతో, సేవా భావంతో భోజనం అందించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న విందు లక్ష్మి వారి మిత్రబృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలంటే మంచి హృదయం, అంకితభావం, మరియు బలమైన టీమ్ వర్క్ అవసరమని స్పష్టం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎక్కడ జరిగినా నెలలో కనీసం మూడు లేదా నాలుగు రోజులు అయినా పాల్గొని సంఘీభావం తెలపడం ద్వారా సేవ చేస్తున్న వారికి మరింత ఉత్సాహం, ధైర్యం లభిస్తుందని తెలిపారు. ప్రజల మద్దతు ఉంటే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించే అవకాశం ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో ఈ అన్నదానం కార్యక్రమాన్ని నియోజకవర్గం మొత్తం విస్తరించేలా, 21 డివిజన్లలో ఒకేసారి నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అలాగే వ్యక్తిగత సందర్భాలైన పుట్టినరోజులు వంటి వేళల్లో ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేయాలని కూడా తెలిపారు. డొక్కా సీతమ్మ స్ఫూర్తితో సేవ చేస్తున్న ప్రతి ఒక్కరికి మరొక్కసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో ఎటువంటి సహాయం అవసరమైనా తమ పూర్తి సహకారం అందిస్తామని బొండా సిద్ధార్థ తెలిపారు.

# ఇంటర్మీడియట్ మూల్యాంకనం పూర్తి."



మచిలీపట్నం, ఏప్రిల్ 9 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ) ఫిబ్రవరి ,మార్చి నెలలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్ల మూల్యాంకనం నోబుల్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్ల మూల్యాంకన ప్రక్రియ మొత్తం గురువారం తో పూర్తి అయినట్లు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ అధికారిణి, కృష్ణా జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి యస్. సరళకుమారి తెలిపారు. మచిలీపట్నం క్యాంపు నందు 203757 పరీక్ష పేపర్లు బోర్డు వారి నిబంధనలు మేరకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా పూరిస్థాయిలో మూల్యాంకన ప్రక్రియ సజావుగా నిర్వహించినట్టు తెలిపారు. అందుకు తమ సహాయ సహకారాలు అందించిన ప్రిన్సిపాల్స్ కు, అధ్యాపకులకు క్యాంపు అధికారి యస్ సరళకుమారి ధన్యవాదాలు తెలిపారు.

# పోలవరం జిల్లా డ్వామా పీడీగా తూతిక శ్రీనివాస విశ్వనాధ్ నియామకం



రంపచోడవరం, నేటి శుభోదయ ::: నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా ఏపీడీ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ ను అల్లూరి సీతారామరాజు జిల్లా, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ నియమించారు. శ్రీనివాస విశ్వనాధ్ ఇప్పటికే జిల్లాలో కీలక విభాగమైన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నోడల్ అధికారిగా, జిల్లా స్వర్ణ పంచాయతీ అధికారిగా పోలవరం జిల్లాకు సేవలు అందిస్తున్నారు. విధి నిర్వహణలో నిబద్దత, ప్రభుత్వ సేవలు, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల సమగ్ర అవగాహన కలిగి ఉండడం, వివిధ శాఖలను సమన్వయం చేయడంలో ఉన్న నేర్పరి తనం, సమస్యలు పరిష్కారంలో చురుకైనా పాత్ర పోషించడం వెరసి శ్రీనివాస విశ్వనాధ్ పేరును డ్వామా పీడీగా నియామకానికి కారణమని తెలిసింది.

# ఏప్రిల్ 12న శ్రీగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం

### భక్తులకు శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ విజ్ఞప్తి




ఒంగోలు, నేటి శుభోదయ ::: చైత్రబహుళ దశమి, ఏప్రిల్ 12వ తేదీ ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీగిరి ప్రదక్షిణ కార్యక్రమం అత్యంత భక్తియుతంగా, శోభాయమానంగా జరుగుతుందని శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటలకు శ్రీగిరి పాదపీఠం వద్దగల శ్రీ బాపూజీ గోశాల వద్ద




గోపూజ నిర్వహించి భక్తులందరూ సామూహికంగా గోవింద నామస్మరణ చేస్తూ సుందరంగా అలంకరించిన పల్లకిలో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను ప్రతిష్ట చేసి భక్తులు తమ భుజస్కంధాలపై మోస్తూ శ్రీగిరి గిరి ప్రదక్షిణతో నగరోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంతటి మహిమాన్వితమైన రోజున సకుటుంబ సపరివార సమేతంగా సామూహికముగా శ్రీగిరి గిరి ప్రదక్షిణ చేసి స్వామివార్ల కృపకు పాత్రులు కావాల్సిందిగా కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం ఒక ప్రకటనలో తెలిపారు.

# విజయవాడలో అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

### నగర పాలక సంస్థ అధికారులతో సమీక్షా సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని

విజయవాడ, ఏప్రిల్ 9 (నేటి శుభోదయ):- విజయవాడ నగరంలో అభివృద్ధి పనులను పూర్తిచేసేలా అధికారులు దృష్టిసారించాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. నగరపాలక సంస్థ అభివృద్ధి పై అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎంపీ కేశినేని చిన్ని సమీక్ష సమావేశంను గురువారం నిర్వహించారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా నేతృతంలో జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, అన్ని విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై నగర అభివృద్ధి పనులను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నగరంలో నిలిచిన స్టాం వాటర్ డ్రైనేజీ పనులు, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం పై సమీక్ష నిర్వహించారు. స్టాం వాటర్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ఇప్పటికే రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ దృష్టి కి తీసుకెళ్లడం జరిగిందని ఎంపీ శివనాథ్ తెలిపారు. అదే క్రమంలో ప్రజలకు ఇబ్బంది , భారాలు లేకుండా నగరపాలక సంస్థ ఆదాయం మెరుగుదలపై ఎంపీ, అధికారులు సమీక్ష నిర్వహించారు. నగరంలో నగర పాలక సంస్థకు ప్రస్తుతం ఉన్న ఆదాయ వనరులు, కాంప్లెక్స్‌ల ద్వారా వచ్చే ఆదాయం, ఇంకా ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్న వాటిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. నగరపాలక సంస్థ సమన్వయంతో నగరంలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో ఎంపీ కేశినేని శివనాథ్ చర్చించారు. వాంబే కాలనీ , మధురానగర్ వద్ద రైల్వే వంతెనల నిర్మాణ పరమైన విషయాలు




తెలుసుకుని అధికారులకు పలు సూచనలను ఎంపీ చేశారు. నగరంలోని కాల్వల బ్యూటిఫికేషన్‌పై ఎంపీ చిన్ని అధికారులతో చర్చించి ఏ విధంగా కాల్వల బ్యూటిఫికేషన్ చేయాలనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అతి త్వరలో విజయవాడ నగరపాలక సంస్థ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుతో సమావేశం ఉంటుందని అధికారులకు తెలిపిన ఎంపీ చిన్ని ఆ సమావేశం నాటికి నగర సమగ్ర అభివృద్ధిపై ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నగర అభివృద్ధిపై ఇప్పటికే సిద్ధంచేసిన డీపీఆర్ లోని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ. ఇటీవలే నగర పాలక సంస్థ గవర్నింగ్ కౌన్సిల్ పదవీ కాలం ముగియడంతో ప్రస్తుతం అభివృద్ధి పనులన్నీ అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయన్నారు. ఆ క్రమంలో నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రలతో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. విజయవాడ నగరానికి కావాల్సిన అవసరాలు, చేపట్టాల్సిన పనుల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. నగర అభివృద్ధికి అడ్డంకులుగా ఉన్న సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ చిన్ని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, డిఎఫ్ఓ మాల్యాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్ రెడ్డి, సామ్రాజ్యం, గోపాలకృష్ణ, ప్రభాకర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ అడుగుపెట్టిన చోట విధ్వంసమే

**-తండ్రి మృతిపైనా రాజకీయాలు చేసిన వ్యక్తి జగన్**
**-వివేకా హత్య వెనుక ఉన్న ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి**
**-తల్లి, చెల్లిని గౌరవించని వ్యక్తి రాష్ట్రాన్ని ఎలా గౌరవిస్తాడు?**
**-రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన పాలన జగన్‌ది**
**-జగన్ పాలనలో రాష్ట్రం అరాచకానికి అడ్డాగా మారింది**
**-ఒక్క ఛాన్స్ ఇచ్చిన ప్రజలు.. జీవితాంతం పశ్చాత్తాపపడ్డారు**
**=రాష్ట్రం బాగుపడితే జగన్‌కు నచ్చదు**
**-జగన్ పాలన అంటే విధ్వంసం, దోపిడి, అరాచకం**
**-జగన్‌ను ఆయన పార్టీ వాళ్లే జోకర్‌లా చూస్తున్నారు**

అమరావతి, ఏప్రిల్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే వైఎస్ జగన్ రెడ్డి తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజల జీవితాలను, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని దెబ్బతీసిందని, ఆయన చేష్టల వలన పరిశ్రమలు పారిపోయాయని, యువతకు ఉద్యోగాలు లేక, రైతు కష్టానికి విలువ లేకుండా పోయిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో మీడియా సమావేశంలో వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేస్తూ, సంక్షేమం పేరుతో అప్పుల బారం పెంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా జగన్ బలహీనపరిచారని మండిపడ్డారు. అభివృద్ధి అన్న మాట కేవలం మాటల్లోనే మిగిలిపోయిందని, నేలమీద మాత్రం విధ్వంసం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. పదవి కోసం కుటుంబాన్ని, సమాజాన్ని, రాష్ట్రాన్ని కూడా తాకట్టు పెట్టే వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. ఒక వ్యక్తి ప్రవర్తన వల్ల కుటుంబాలు ఎలా




చీలిపోతాయో, సమాజంలో విభేదాలు ఎలా వస్తాయో, ప్రాంతాల మధ్య, కులాల మధ్య ఎలా చిచ్చు పెట్టొచ్చో జగన్‌ను చూస్తే అర్థమవుతుందని అచ్చెన్నాయుడు అన్నారు. 2014-19 మధ్య సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణయుగాన్ని చూసిందని, కానీ 2019లో ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించి, ఆర్థిక వ్యవస్థను కుదేలు చేశారని ఆరోపించారు. 2024లో ప్రజలు జగన్‌కు గట్టిగా బుద్ధి చెప్పారని, సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ఘన విజయం ఇచ్చారని పేర్కొన్నారు. కేవలం 22 నెలల్లోనే రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టి, అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. రాయలసీమకు నీరు అందిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తూ, అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తుంటే జగన్‌కు రాష్ట్రం మీద ఎందుకింత కక్ష? అని ప్రశ్నించారు. జగన్‌కు పదవి తప్ప మరో ఆలోచనే లేదని, ముఖ్యమంత్రి కుర్చీ కోసం ఆయన ఎవరినైనా, ఏదైనా త్యాగం చేస్తారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కనిపించకపోయినప్పుడు రాష్ట్రం మొత్తం ఆందోళన చెందింది. ఆనాడు చంద్రబాబు నాయుడు కూడా ప్రత్యేకంగా ఆచూకీ కోసం ప్రయత్నించారు. కానీ అదే సమయంలో జగన్ సీఎం పదవి కోసం సంతకాల సేకరణలో పడ్డారని అందరికీ తెలుసు అని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణంపై కూడా అనేక అనుమానాలు ఉన్నాయని, ఆ రోజు జగన్ ఎక్కడ ఉన్నారు, ఇతర రాష్ట్రాల్లో ఎందుకు ఉన్నారు అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్ మరణం వెనుక జగన్ పాత్ర ఉందని అప్పట్లోనే పలువురు సీనియర్ నాయకులు మాట్లాడారు. బొత్స సత్యనారాయణ కూడా బహిరంగంగా వ్యాఖ్యానించారు. ఆ రోజున మేము అంత సీరియస్‌గా తీసుకోలేదు. కానీ జగన్ తరువాత ప్రవర్తన చూస్తే ఇప్పుడు అనుమానాలు మరింత పెరుగుతున్నాయి అని అచ్చెన్నాయుడు అన్నారు. వివేకానంద రెడ్డి హత్యను ప్రస్తావిస్తూ, బాబాయిని కిరాతకంగా చంపి, ఆ ఘటనను రాజకీయ లాభాల కోసం ఉపయోగించుకున్న వ్యక్తి జగన్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తల్లి, చెల్లిని కూడా బయటకు పంపించిన వ్యక్తి జగన్. కుటుంబ సభ్యులను కూడా గౌరవించని వ్యక్తి రాష్ట్ర ప్రజలను ఎలా గౌరవిస్తాడు? అని ప్రశ్నించారు. అమరావతి రాజధానిపై కూడా జగన్ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. అమరావతిని అంగీకరించిన జగన్, అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారు. ప్రజల ఆశలు, రైతుల త్యాగాలను తాకట్టు పెట్టారు అని విమర్శించారు. అమరావతి రాష్ట్రానికి ఏకైక రాజధాని. దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు, అన్ని ప్రాంతాల ప్రజలు అమరావతికి మద్దతు తెలిపారు. కానీ జగన్ మాత్రం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారు అని అన్నారు. జగన్‌ను ప్రజలు ఇక నమ్మరని, ఆయనను ఆయన పార్టీ వాళ్లే జోకర్‌లా చూస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. నిమిషానికి ఒక మాట, పూటకు ఒక మాట మాట్లాడే వ్యక్తి జగన్. ఆయన మాటకు ఆయనకే విలువ లేదు. పదవి కోసం ఆయన కుటుంబాన్ని, పార్టీని, రాష్ట్రాన్ని కూడా తాకట్టు పెట్టారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని మళ్లీ బాగు చేయాలంటే ఇటువంటి వ్యక్తులకు రాజకీయాల్లో స్థానం ఉండకూడదు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా తెలివైన వారు. ఒక్కసారి అవకాశం ఇచ్చారు. ఇక జీవితంలో జగన్‌కు అధికారంలోకి వచ్చే అవకాశం లేదని ప్రజలు ఇప్పటికే నిర్ణయించారు అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# నవకార్ మహా మంత్రంతో మానసిక ప్రశాంతత

### జైనుల ప్రపంచ నవకార్ మహా మంత్ర దివస్ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని

విజయవాడ, ఏప్రిల్ 9 (నేటి శుభోదయ):- నవకార్ మహా మంత్రం పఠించినా, విన్నా మానసిక ప్రశాంతత లభిస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటూ) ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో గురువారం జరిగిన ప్రపంచ నవకర్ మంత్ర దివస్ కార్యక్రమంలో ఎంపి కేశినేని చిన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీ కేశినేని చిన్నికి వేలాదిమంది జైన్ లు, జైన్ సంఘ పెద్దలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీ చిన్ని ముందుగా భగవాన్ మహావీర్ చిత్రపటానికి నమస్కరించి వేదికపై ఉన్న రాజ్ నమ్రతా శ్రీజీ ఆశీస్సులు తీసుకున్నారు. జైన్ కుటుంబ సభ్యులందరికీ ప్రపంచ నవకర్ మహా మంత్ర దివస్ శుభాకాంక్షలు తెలిపారు. జైన పెద్దలు, సోదర , సోదరీ మణులతో కలసి కొద్దిసేపు నవకార్ మహామంత్ర పఠనం చేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మహామంత్ర దివస్ వేడుకలలో పాల్గొని కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా ఇచ్చిన సందేశాన్ని ఎంపీ కేశినేని చిన్ని సైతం విన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల్లో, సుమారు 9000 సెంటర్లలో ప్రపంచ నౌకార్ మహాతంత్ర దివస్ కార్యక్రమం ను ఏక కాలంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. విజయవాడలో వేలాది మంది జైన సోదరీ, సోదరులు మహామంత్ర దివస్ లో పాల్గొనడం ఓ పండుగ వాతావరణంను తలపిస్తోందన్నారు. ఢిల్లీ నుంచి కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా సైతం అక్కడ వేడుకలలో పాల్గొని సందేశం ఇవ్వడం, విజయవాడలో తాను ఇక్కడ మహామంత్ర దివస్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నవకార్ మహా మంత్రం అనేది మనసుకి ప్రశాంతతను, స్థిరత్వాన్ని, ప్రతి ఒక్కరిలోనూ సమాన భావాన్ని ప్రసాదించే ఒక పవిత్ర శక్తి అన్నారు. పధానమంత్రి నరేంద్ర మోడీ జైన్ గురువుల ఆచారాలను



పాటించడం వల్లే ప్రపంచ స్థాయి నాయకుడిగా ఎదిగారని, మోదీ మనసు ప్రశాంతంగా ఉండడానికి ఈ మంత్రమే కారణమని తెలుస్తోందన్నారు. అరిహంతులు, సిద్ధులు, ఆచార్యులు వంటి మహోన్నత గురువులు చూపిన బాటలో శాంతియుత సమాజంలో అహాన్ని వీడి నడవడమే నవకర్ మహా మంత్ర ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. బయట ఉన్న శత్రువుల కంటే మనలోని అహంకారం, కోపం, లోభితనం వంటి ప్రతికూల ఆలోచనలను జయించడమే నిజమైన విజయమని భగవాన్ మహావీరుడు బోధించారని, ఆ మార్గంను అనుసరించి జైనులు ధన్యత పొందుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం తన కోపాన్ని విడనాడి శాంతియుత భావాలతో పరోక్షంగా జైన్ మత సిద్ధాంతాలతో నడుస్తున్నారని, ప్రభుత్వ పరంగానూ జైనుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. విజయవాడ నగరాన్ని గొప్ప వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దడంలో జైన్ సమాజం చేసిన కృషి మరువలేనిదన్నారు. పేద ప్రజల కోసం జైన్ సమాజం నిర్వహిస్తున్న విద్యా, వైద్య మరియు అన్నదాన కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమైనవని, జైన్ సమాజం కోరిన విధంగా స్కూల్ , హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత మంత్రులను కలిసి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఎంపీ శివనాథ్ తెలిపారు. విజయవాడ నగరం అభి వృద్ధి , ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో జైన సమాజం, జైన్ యువత చురుకైన పాత్ర పోషించాలని కోరారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీఐటీఓ) విజయవాడ చాప్టర్ ఛైర్మన్ కమలేష్ జైన్ ఫోలోముతా మాట్లాడుతూ విజయవాడ నగరంలో జైనులకు ఏ సమస్య వచ్చినా, తెలియజేయగానే ఆ సమస్య పరిష్కారంకు ఎంపి చిన్ని కృషి చేస్తున్నారని అందుకు జైన సమాజం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ నవకార్ మహామంత్ర్ దివస్ కార్యక్రమంలో ఎంపీ శివనాథ్ సైతం పాల్గొనడం తమ కెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటూ) విజయవాడ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ప్రతినిధులు దినేష్ కుమార్ జైన్, మనీష్ కుమార్, రాకేష్ కుమార్ జైన్, మనీష్ కుమార్ జైన్, కుండమ్మాల్ గాంధీ, ప్రవీణ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసెంట్ రోడ్డులో స్ట్రీట్ వెండింగ్ లైసెన్స్ లేని వీధి వ్యాపారస్తులకు నోటీసులు జారీ

**విజయవాడ, ఏప్రిల్ 9 (నేటి శుభోదయ):- బీసెంట్ రోడ్డులో స్ట్రీట్ వెండింగ్ లైసెన్స్ లేని వీధి వ్యాపారస్తులకు నోటీసులను గురువారం సాయంత్రం విజయవాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది జారీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు మాట్లాడుతూ స్ట్రీట్ వెల్డింగ్ లైసెన్స్ లేకుండా వారు వ్యాపారం చేసేందుకు బీసెంట్ రోడ్ లో అనుమతి లేదని, లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నందుకు గల కారణాలు, సంజాయిషీ వారు ఏడు రోజులలోపు సమర్పించాలని లేనిచో 30 రోజుల్లో విచారణ జరిపి వారిపై చట్టరీత్యామైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ 2 పట్టణ ప్రణాళిక, యు సి డి సిబ్బంది పాల్గొన్నారు.**



## రామగుండం లో బి.ఎల్.ఓ లు గా రాజీనామా చేసిన 114 మంది ఆర్పీలు



మంథని /రామగుండం , ఏప్రిల్ -09,నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం లో బూత్ లెవెల్ అధికారులుగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్పీలు 2016 నుంచి వారికి అనుకూలమైన ప్రాంతంలో పని చేస్తున్న వారిని రెవెన్యూ అధికారులు కొంతమంది ఆర్పీలను దగ్గరి ప్రాంతం నుండి దూర ప్రాంతాలకు పంపడం వల్ల ఆర్పీ లపై ఆర్థిక భారం పడుతుంది. ఆర్పీ లు ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు చెందిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఇప్పించేందుకు తమ విధులను నిర్వర్తించడం జరుగుతుంది. ఇది కాకుండా అదనంగా ఆర్పీ లు బి.ఎల్.ఓ విధులు కూడా ఎలాంటి బెనిఫిట్ లేకుండా అదనంగా చేయడం జరుగుతుంది. ఆర్పీ లు స్వంతం గా డబ్బులు పెట్టుకుని రవాణా భారాన్ని మోయడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఆర్పీలకు గౌరవ వేతనం కూడా 6 వేలు మాత్రమే ఇస్తారు, అదనంగా బి.ఎల్.ఓ లు గా పని చేస్తున్న ఆర్పీ లకు ప్రభుత్వం ఎలాంటి రవాణా ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. దూర ప్రాంతాల కు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలు వెళ్ళేందుకు సుముఖంగా లేరు, కొంత మంది అధికారులు ఆర్పీ లను దూర ప్రాంతాలకు వెళ్ళాలని ఒత్తిడి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నందున 114 మంది ఆర్పీ లు బి.ఎల్.ఓ లు గా విధులు నిర్వహించలేమని పేర్కొంటూ రాజీనామా చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ స్పందించి దూర ప్రాంతాలకు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలను పంపకుండా దగ్గర ఉన్న ప్రాంతాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్పీ లు కోరుతున్నారు.

## హెచ్ఎంఐఎస్ పై వైద్య సిబ్బందికి శిక్షణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 09 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు హెచ్ఎంఐఎస్ పై శిక్షణను డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఏఎన్ఎంలు రోజు వారి వీధుల్లో అందించే వైద్య ఆరోగ్య సేవలను ముఖ్యంగా గర్భిణీ స్త్రీల నమోదు,హాస్పిటల్లో జరిగిన ప్రసవాలు,వ్యాధి నిరోధక టీకాలు,మాతా శిశు మరణాలు,జీవనశైలి వ్యాధులపై చేస్తున్నటువంటి నిర్ధారణ పరీక్షలు మొదలగు వైద్య సేవలు అన్నింటిని హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం నందు వైద్య సేవలు అందించిన వెంటనే ఎంటర్ చేయాలన్నారు.అందరూ ప్రతిరోజు సమయపాలన పాటించాలని,కేంద్రాల వారిగా కేటాయించిన లక్ష్యాలను 100% పూర్తి చేయాలన్నారు.ఈ శిక్షణను డిడిఎం నారాయణ,హెచ్ ఈ ఓ శ్రీనివాస్ ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఈ శిక్షణకు ఆర్మూర్ డివిజన్ కు చెందిన పి.హెచ్.సిల ఏఎన్ఎంలు పాల్గొనడం జరిగింది.



## చిన్నారులను దీవించిన వైరా ఎమ్మెల్యే



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూరు మండల కేంద్రంలోని సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన పుచ్చకాయల పరమేశ్వరరావు, లక్ష్మీ తిరుపతమ్మ దంపతుల కుమార్తెలు సాయి గ్రీష్మ, హర్షినిల ఓణీల ఫంక్షన్‌కు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అతిథిగా హాజరై చిన్నారులను దీవించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యేతో పాటు ఏన్కూరు ఎస్సై నారబోయిన సంధ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, మాజీ రైతుబంధు కన్వీనర్ మేడ ధర్మారావు, పలువురు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## డీసీపీ రాజేష్ సందర్శన కేసుల పరిష్కారంలో వేగం పెంచాలని సూచన



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని శంషాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి)బి.రాజేష్ ఈరోజు పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలు మరియు పోలీస్ స్టేషన్ పనితీరును సమగ్రంగా సమీక్షించారు.స్టేషన్‌లో నమోదైన ఆస్తి నేరాలు,తీవ్రమైన నేరాలు (ఘోర నేరాలు) మరియు పెండింగ్‌లో ఉన్న కేసుల రికార్డులను పరిశీలించి,దర్యాప్తు పురోగతిపై అధికారులతో చర్చించారు.ముఖ్యమైన కేసుల దర్యాప్తులో వేగం పెంచాలని,సాక్ష్యాధారాల సేకరణలో నాణ్యతను మెరుగుపరచాలని దర్యాప్తు అధికారులకు ఆదేశించారు.రౌడీ షీటర్లు,సస్పెక్ట్ షీటర్లు మరియు పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెట్రోలింగ్ వాహనాల పనితీరు,డయల్-100 కాల్స్‌కు వేగవంతమైన స్పందన,నైట్ పెట్రోలింగ్ మరియు బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.సున్నిత ప్రాంతాల్లో పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజా స్నేహపూర్వక పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ,ప్రజల ఫిర్యాదుల పట్ల సానుకూలంగా స్పందించాలని,బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు.విధుల నిర్వహణలో క్రమశిక్షణ,జవాబుదారీతనం పాటించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీ నారాయణ రెడ్డి,సబ్ ఇన్‌స్పెక్టర్లు దయాకర్ రెడ్డి,లక్ష్మయ్య, ఫైసల్ అహ్మద్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ పద్మావతికి ఉత్తమ హోమియో వైద్యాధికారి అవార్డు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన కేంద్రంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న, జిల్లా ఆయుష్ ఇన్‌చార్జ్ అధికారి డాక్టర్ పద్మావతికి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ హోమియో మెడికల్ ఆఫీసర్ అవార్డు ప్రదానం చేశారు.ఈ అవార్డును ఏప్రిల్ 7, 2026న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య మంత్రి అందజేశారు.హోమియో వైద్య రంగంలో ఆమె అందించిన సేవలు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో చూపిన కృషి, ఆయుష్ సేవల అభివృద్ధికి చేసిన సహకారం గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అధికారులు డాక్టర్ పద్మావతి అంకితభావం, కృషిని ప్రశంసించారు. ఆమెకు ఈ అవార్డు దక్కటంతో సహచరులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కొనసాగించాలి

: ఏలూరి శ్రీనివాసరావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: భద్రాచలంలోని ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ భద్రాచలం లో ఏప్రిల్ 13 వ తేదీన టీజీఈజేఏసీ అధ్వర్యములో 'అభ్యర్థన సదస్సు నిర్వహించాలని నిర్ణయించామని టీజీఈజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు . గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాచలం దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం పుణ్యక్షేత్రం దాని పరిసర ప్రాంతాల అభివృద్ధిని కాంక్షిస్తూ, గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామ పంచాయతీలను (పురుషోత్తపట్నం, గుండాల పిచ్చికలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు) తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని టీజీఈ జేఏసీ కోరుతున్నది.ఈ నేపథ్యంలో, ఈ నెల 13వ తేదీ, సోమవారం (ఏకాదశి) భద్రాచలంలోని పాత ఆర్ అండ్ బి బిల్డింగ్ మైదానంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భారీ "అభ్యర్థన సదస్సు" అన్ని ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులచే నిర్వహించబడుతుంది. ప్రస్తుతం ఈ ఐదు పంచాయతీల ప్రజలు వైద్య, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ సేవల కోసం వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామాలు విలీనమైతేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. ఈ సదస్సుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మంత్రులు (తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క), ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఉద్యమంలో జర్నలిస్టులు, ఉద్యోగులు ఏ విధంగా పోరాడారో, అదే స్ఫూర్తితో ఈ విలీనం కోసం కూడా పోరాడాలని ఇది కేవలం రాజకీయ అంశం కాదు, భద్రాద్రి రామయ్య భూములను కాపాడుకోవడం, స్థానిక ప్రజల సౌకర్యం కోసం చేస్తున్న సామాజిక బాధ్యత అని, కేంద్ర ప్రభుత్వం, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలంగా స్పందించి, శాస్త్రీయంగా ఈ ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యావత్తు ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు అందరూ ప్రజా ప్రతినిధులని ప్రజలని ప్రజా సంఘాలని ఉద్యమ సంఘాలని విద్యార్థి సంఘాలని జర్నలిస్టుల్ని ప్రొఫెషనల్స్ అందరిని కూడా మేము ఉద్యోగ సంఘాలుగా సమన్వయం చేయడానికి ఒక దండకి దారం ఎలా ఉంటుందో అలా



పని చేసేవాళ్ళమే. మీరు ముందు ఉండి నడిపియాలి ఈ ఐదు పంచాయతీలు కూడా వస్తేనే సంపూర్ణమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి రాముని రామాలయం డెవలప్ కావాలన్నా తెలంగాణ భవిష్యత్తు తూర్పు దిశగా పెరగాలన్న ఈ ఐదు గ్రామ పంచాయతీల కీలకం. ఈ ఐదు గ్రామ పంచాయతీలు కూడా సరైన రహదారులు గాని విద్యా వైద్య సౌకర్యాలు గాని ఇవన్నీ ఇబ్బందులు ఉన్నాయి వీటి పరిష్కారానికి ఈ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలన్నారు.ఈ అభ్యర్థన సదస్సును విజయవంతం చేయవలసిందిగా అఖిల పక్ష నాయకులను, విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలను, జర్నలిస్టు మిత్రులను ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజీఈజేఏసీ సాదరంగా ఆహ్వానిస్తోందని తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో భద్రాద్రి పునరేగీకరణ విస్తృతస్థాయి అఖిలపక్ష సమావేశ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీజీఈజెఏసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, టీజీవో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య,హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరాస్వామి, టీపీటీఫ్ కార్యదర్శి వెంగలరావు,యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్ , టిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, ఫోర్త్ క్లాస్ అసోసియేషన్ బాధ్యులు బిక్కు, వెంకటరమణ, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ విజయకుమార్, మున్సిపల్ అసోసియేషన్ సుధాకర్ బుర్రి వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీరస్వామి, హెచ్ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు రుక్మారావు, జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ కొప్పిశెట్టి సురేష్, పెన్షనర్స్ అసోసియేషన్ వేణు, ఔట్సోర్సింగ్ అసోసియేషన్ బుర్రి వినోద్ కుమార్, మార్కెటింగ్ అసోసియేషన్ ఆంజనేయులు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అస్లాం, సయ్యద్ జిలాని, టీజీవో నాయకులు సూరంపల్లి రాంబాబు, తిరుపతిరావు, శ్రీకాంత్ , తాజుద్దీన్, గోపాలకృష్ణ కృష్ణార్జున తిరుపతిరావు, టీఎన్జీఓస్ మహిళా విభాగం చైర్ పర్సన్ మృదుల, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, ఎర్రమళ్ళ శ్రీనివాసరావు,కోణార్, విక్కిర్యాల శ్రీనివాస్, జెడ్ ఎస్ జైపాల్ మల్లోజు వెంకన్న , పొట్ట పెంజర రామయ్య, కెవి రమణ రవికుమార్ తాళ్లూరు చంద్రశేఖర్, గుడిపూడి శ్రీనివాస్, ఎంవీ వీరయ్య, దుర్గాప్రసాద్, రమణ యాదవ్, ఎర్రమల శ్రీనివాస్ చంద్రశేఖర్ గౌడ్, గజ్జల మృదుల ఎర్ర రమేష్, అజ్మత్ బెగ్, గఫూర్, లింగం సురేష్ , టీజీవో, టీఎన్జీవో, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్స్, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్, ఉద్యోగులు సకల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నెల 13వ నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్- 09, నేటి శుభోదయ:నెల 13వ నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి .. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.....రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఈ నెల 13నుంచి గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ..... అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ , డిసిపి రాంరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్ ,మున్సిపల్ మిషనర్లు వెంకటేష్, మనోహర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలో భాగంగా పహాడీషరీఫ్ పాత పోలీస్ స్టేషన్ పరిశీలన



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 09:)పహాడీషరీఫ్:శంషాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) తన వార్షిక తనిఖీలలో భాగంగా పహాడీషరీఫ్ పాత పోలీస్ స్టేషన్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంగణం మరియు పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. పాత పోలీస్ స్టేషన్ భవనం చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ఆ ప్రదేశాన్ని పరిరక్షించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డీసీపీ ఆదేశాలు జారీ చేశారు. భవనం భద్రత,పరిశుభ్రత మరియు సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే,భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.


## సిడిపిఓ శాంతిశ్రీ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలకు పోషణపై అవగాహన కార్యక్రమం

### పోషణ పక్వాడ ప్రారంభం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో ,పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం పరిధిలోని తుక్కుగూడ సెక్టార్ మంకల్ గ్రామంలో సిడిపిఓ శాంతిశ్రీ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రెండవ నెల బాలింతల గృహ సందర్శన చేపట్టి,మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపే ముర్రుపాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు.ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,ఇతర ద్రవాలు ఇవ్వకూడదని సూచించారు.తల్లిపాలలో శిశువుకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తి పెంపుకు కావలసిన అన్ని గుణాలు ఉన్నాయని తెలిపారు.ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ప్రారంభించాలనే విషయాన్ని వివరించారు.గర్భిణీలు మానసికంగా ప్రశాంతంగా ఉండాలని,కుటుంబ సభ్యుల సహకారం అవసరమని సూచించారు.అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకుని ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందించే పోషకాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు.గర్భధారణ సమయంలో ప్రతినెల బరువు పెరుగుదల,ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, శిశువుకు సమయానికి టీకాలు వేయించుకోవాలని సూచించారు.9వ నెలలో విటమిన్-ఏ ఇవ్వడం, ఆపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అలివేలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ విద్యావతి, అంగన్వాడీ టీచర్లు వెంకటేశ్వరి, నిర్మలతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గ్రామపంచాయతీలో వైద్య శిబిరము

### మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి మల్లాపూర్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 09: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గురువారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి హాజరై రిబ్బన్ కత్తిరించి హెల్త్ క్యాంపును ప్రారంభించారు.డాక్టర్ బృందం పాల్గొని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వరూప,వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,వరుణ్ గౌడ్,సురేందర్ రెడ్డి,సంతోష మధుసూదన్ రావు,స్వాతి రాజేష్,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మై నే రాజస్థాన్ కా షేర్ - లీడర్లందరూ నా వాళ్లే

### పర్మిషన్లు, పర్యవేక్షణలు జాంతా నై

### - మార్కెట్ కమిటీ తో మాకేంటి

### - ప్రాణాలే కాదు పైసలతోనూ చెలగాటం

తల్లాడ, నేటి శుభోదయ ::: మామిడి సాగులో భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది.మామిడి పండ్లలో రారాజుగా పిలుస్తారు.ఇది మన జాతీయ ఫలం. తెలంగాణలో ముఖ్యంగా కరీంనగర్,ఖమ్మం,అదిలాబాద్, మహబూబ్ నగర్ లలో ఎక్కువగా సాగు చేస్తున్నారు. మన మామిడి మార్కెట్లో దొరికే మామిడికి పక్క రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో మంచి పేరుంది. ప్రస్తుత పరిస్థితుల్లో మామిడి మార్కెట్ స్థానికుల చేతుల్లో నుంచి ఏకంగా ఇతర రాష్ట్రాల వారి చేతుల్లోకి వెళ్లిపోయింది.రాజస్థాన్ నుంచి వచ్చిన కొంతమంది వ్యాపారులు జాతీయ రహదారి వెంట ఉన్న షెడ్లను లీజుకు తీసుకొని,స్థానికంగా కొంతమంది దళారులను ఏర్పాటు చేసుకొని ఉత్తరాదికి ముఖ్యంగా ఢిల్లీ,హిమాచల్ ప్రదేశ్,హర్యానా,పంజాబ్,మహారాష్ట్ర వంటి పలు రాష్ట్రాలకు మామిడిని ఎగుమతి చేస్తున్నారు.మాయా లేదు మర్మం లేదు జస్ట్ కాల్షియం కార్బైడ్ ఉంటే చాలు అన్నట్టు ఉదయం ఆకుపచ్చ రంగులో ఉన్న మామిడికాయ వినటానికి కాదు చూడటానికి కూడా రంగు కూడా వావ్ అనిపించేలా సాయంత్రానికి పసుపు పచ్చ కలర్లోకి మారిపోయి పండుగా మార్చు తున్నారు.ప్రస్తుత మన మార్కెట్లలో అక్కడక్కడ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా అప్రూవల్ అయిన ఇథలీన్ రిపేనర్ కవర్స్ దర్శనమిస్తున్నాయి. వాస్తవానికి ఈ ప్యాకెట్లు పౌడర్ ద్వారానో, గ్యాస్ ద్వారానో మాగ పెట్టడం వల్ల పెద్దగా సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు అని శాస్త్రీయ చెప్పుకొస్తుంటారు. కానీ ఈ ప్యాకెట్లలో వాడేది మాత్రం కాల్షియం కార్బైడే అని, అందువల్ల ఈ ప్యాకెట్లను నీళ్లలో ముంచి పండ్లను మాగబెడు తున్నారని మామిడి ప్రియులు వాపోతున్నారు. తల్లాడ మండలం నుంచి పక్క రాష్ట్రాలకి కాకుండా దేశ విదేశాలకు మామిడి పండ్ల వ్యాపారం యదేచ్ఛగా నడుస్తున్న రాజస్థాన్ నుంచి వచ్చిన వ్యాపారులు మాత్రం మార్కెట్ కమిటీ అనుమతులతో మాకేంటి? జిఎస్టి మాకెందుకు? నాయకులందరూ మా వాళ్లే, పర్మిషన్లు, పర్యవేక్షణలు అంటూ ఎవరు వచ్చినా పండ్లలో పెట్టి పైసలు ఇస్తే పని అయిపోతుంది అంటూ బహిరంగ ప్రగల్భాలు పలుకుతున్న పట్టించుకోవలసిన అధికారులు మాత్రం తమ వాటా పండ్లు తమకు వస్తే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. కనీసం జిల్లా కలెక్టర్ స్పందించి టెస్ట్ చేస్తే టెస్ట్ కి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్న మామిడి పండ్ల వ్యాపారాలపై నిఘా పెట్టించి మార్కెట్ కమిటీ ఆదాయాన్ని పెంచడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ఈనెల 19న హిందూ సమ్మేళనాన్నికి అందరికీ ఆహ్వానం:హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షుడు,మాజీ శాసనమండలి చైర్మన్ కి స్వామి గౌడ్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 09 (నేటి శుభోదయ): కిస్మత్పూర్ లో ఈనెల 19వ తేదీన హిందూ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్టు హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షుడు,మాజీ శాసనమండలి చైర్మన్ కి స్వామి గౌడ్ వెల్లడించారు.గురువారం కిస్మత్పూర్ లోని హనుమాన్ దేవాలయంలో కమిటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి మాధవరెడ్డితో పాటు కమిటీ సభ్యులతో కలిసి ఆయన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కిస్మత్పూర్ వేదికగా హిందూ బంధువులందరికీ ఐక్యం చేసేందుకు ఈ హిందూ మహాసమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగద్గిరిగుట్ట కేదార్నాథ్ క్షేత్రాధిపతి శివ రుద్ర సాధువు,భాగ్యనగర్ విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సత్సంగ్ ప్రముక్ శాలివాహన పండరినాథ్,ఎంజిఐటి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ సుధారాణి లు హాజరవుతారన్నారు.కిస్మత్పూర్ లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సాయంత్రం ఐదు గంటల నుండి ఈ హిందూ మహాసమ్మేళన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.ముఖ్య అతిథుల ప్రసంగాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమ్మేళన కార్యక్రమానికి కిస్మత్పూర్,దర్గా ఖలీజ్ ఖాన్,హిమాయత్ సాగర్ ప్రాంతాలకు చెందిన హిందూ బంధులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన హిందూ సోదర సోదరీమణులంతా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో కమిటీ సభ్యులు నర్సింగరావు,స్వామి,విఠలయ్య,దశరథ్,జి వెంకటేష్,రామచంద్రారెడ్డి,దామోదర్ రెడ్డి,చంద్రశేఖర్,నీరుడు పవన్ సాయి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# బాయ్ ఫ్రెండైనా ఉండాలి..బ్యాగ్రౌండ్ ఐనా ఉండాలి

## సినిమా ఛాన్సులపై పవన్ హీరోయిన్ సంచలన వ్యాఖ్యలు

చలనచిత్ర రంగంలో తారలుగా రాణిం చాలని చాలా మందికి ఉంటుంది. అయితే అది అందరి వల్లా సాధ్యపడేది కాదు టాలెంట్ మాత్రమే ఉంటే చాలదు ఇంకా చాలా చాలా ఉండాలి. అలాంటి వాటిలో ఇటీవల బాగా చర్చనీ యాంశం అవుతున్న విషయం సినీ పరిశ్రమలో అప్పటికే స్థిరపడిన కుటుంబాలు, వారికి సంబంధీకులకే తప్ప బయటివారికి అండా దండా లభించవనేది. అందువల్లే బయటివారికి సినిమా రంగంలో అంత త్వరగా అవకాశాలు రావని, ఏదోలా వచ్చినా సక్సెస్ అయినా కూడా స్థిరపడడం కష్టమేనని బయటి నుంచి ఆ రంగంలోకి వచ్చిన వారి ఆరోపణ. అలా ఆరోపిస్తున్నవారిలో తాజాగా సీనియర్ నటి అమీషా పటేల్ కూడా చేరింది. కహోనా ప్యార్ హై సినిమాలో హృతిక్ రోషన్ తో పాటు తెరంగేట్రం చేసిన ఈ నటి ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. పవన్ కళ్యాణ్ సరసన బద్రి, నాని, నరసింహుడు, పరమవీర చక్ర..సినిమాలతో తెలుగు ప్రేక్షకులకూ దగ్గరైంది. ఆ తర్వాత అకస్మాత్తుగా సినిమాలకు దూరమైన అమీషా ఐదు సంవత్సరాల విరామం తర్వాత 2023లో సన్నీ డియోల్, ఉత్కర్ష్ శర్మతో కలిసి గదర్ 2 చిత్రంతో తిరిగి తెరపైకి వచ్చింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ దగ్గర రూ.686 కోట్లు వసూలు చేసి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత ఆమె చివరిగా 2024లో విడుదలైన తౌబా తేరా జల్వా చిత్రంలో కనిపించింది. ఈ చిత్రానికి విమర్శకుల నుంచి ప్రతికూల సమీక్షలు వచ్చాయి, కానీ అమీషా నటనకు మాత్రం ప్రశంసలు లభించాయి. ఆ తర్వాత మళ్లీ తన తదుపరి ప్రాజెక్ట్ గురించి అమీషా ఇంతవరకూ ప్రకటించలేదు. ఎన్ని హిట్ సినిమాల్లో చేసినా అమీషాకు రావాల్సినంత స్టార్ డమ్ రాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను టాప్ హీరోయిన్ కాకపోవడానికి కారణమైన సినిమా పరిశ్రమ పరిస్థితులపై నిర్మొహమాటంగా తన అభిప్రాయాల్ని వ్యక్త పరచింది. తన మనస్తత్వం కారణంగా సినీ పరిశ్రమ లోపలి వ్యక్తులు తనను ఇష్టపడరని అమీషా చెప్పింది, సినీరంగంలో రాణించాలంటే ఏదో ఒక శిబిరానికి చెందిన వారై ఉండాలంది. ‘ నేను శిబిరాలకు చెందినదానిని కాదు, వారితో పంచుకోవడానికి నాకు దురలవాట్లు లేవు. మందు తాగను, సిగిరెట్ త్రాగను లేదా పని కావాలని మస్కా-లగావో (కాకాపట్టడం లాంటివి) చేయను నా అర్హత ప్రకారం నాకు ఏది దొరికితే అది నాకు లభిస్తుంది. ఆ కారణంగా వారు నన్ను ఇష్టపడరు. అయినా సరే నేను లొంగిపోను.’ అంటూ తేల్చి చెప్పేసింది. తనకు తొలి చిత్రం అవకాశం కూడా అతి కష్టమ్మీద వచ్చిందని అంది. ‘కహో నా... ప్యార్ హై’ సినిమా కోసం తాను మొదటి ఎంపిక కాదని, తొలుత కరీనా కపూర్ ను ఎంచుకున్నారని తెలిపింది. అయితే నిర్మాత రాకేష్ రోషన్ కు



కరీనా కపూర్‌తో విభేదాలు వచ్చాక ఆమె ప్రవర్తన పట్ల అసంతృప్తి వచ్చిన కారణంగా ఆమెను ఆ సినిమా నుంచి తొలగించిన తర్వాత మాత్రమే తనకు ఆ అవకాశం వచ్చిందని ఆమె గుర్తుచేసుకుంది. పరిశ్రమ లో సన్నిహితుడో, భాగస్వామి లేనప్పుడు ఒంటరిగా అందులో ఇమడడం చాలా కష్టం అంటోందామె. ‘సినిమా పరిశ్రమకు చెందిన ఓ బాయ్‌ఫ్రెండ్ లేదా ఒక భర్త లేనప్పుడు ఆ అమ్మాయి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. మీరు పవర్ ఫుల్ కపుల్‌గా లో ‘సగం’ కానప్పుడు రాణింపు చాలా కష్టం. ఎందుకంటే మీకు మద్దతు ఇచ్చే వ్యక్తులు ఉండరు. మిమ్మల్ని సమర్థించడానికి ఎటువంటి కారణం లేదు కదా ఆఫ్టాల్.. మీరు బయటి వ్యక్తి.” అంటూ ఆమె వ్యాఖ్యానించింది.



## ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న పాయల్.. నడుము వయ్యారాలతో!

సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగిపోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది. ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారు తున్నాయి. పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది. అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డిఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా భయపెట్టేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళ్ లో కూడా సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.

# ‘ఏఐ’ ముద్ర..పడాల్సిందే



పాదించిన పార్లమెంటరీ కమిటీ

డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలు ప్రపంచాన్ని కలవర పెడుతున్న అతిపెద్ద సమస్య. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఉపయోగించి రూపొందించే ఈ కంటెంట్ విషయంలో మన దేశం కఠిన నియమాలు తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తోంది. నకిలీ సమాచార వ్యాప్తిని అరికట్టే లక్ష్యంతో పార్లమెంటరీ కమిటీ కొత్త నిబంధనలను ప్రతిపాదించింది. వీడియోలను రూపొందించే కంటెంట్ క్రియేటర్లకు లైసెన్స్ తోపాటు.. వీడియోలు, చిత్రాలను ఏఐతో రూపొందించినట్టు వెల్లడించే లేబులింగ్ వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. కమ్యూనికేషన్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి.. లోక్‌సభ సభ్యుడు నిషికాంత్ దూబే నేతృత్వంలో ఏర్పాటుచేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవలే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఒక ముసాయిదా నివేదికను సమర్పించింది. నకిలీ వార్తలను వ్యాప్తి చేయడానికి ఏఐని ఉపయోగించే వ్యక్తులు లేదా కంపెనీలను గుర్తించి, విచారించడానికి కఠినమైన సాంకేతిక, చట్టపరమైన నియ మాలను అమలు చేయాలని కమిటీ తన నివేదికలో వెల్లడించింది. ఈ ప్రతిపాదనలు కార్యరూపంలోకి వస్తే.. భారత్‌లో కంటెంట్ క్రియేటర్స్ ఏఐని ఉపయోగించే విధా నం పెద్ద ఎత్తున మారుతుందని, అలాగే పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందన్నది నిపుణుల మాట. ఏఐతో రూపొందిన తప్పుడు సమాచారం విషయంలో శిక్షా నిబంధనలను సవరించాలని, జరిమానాలను పెంచాలని కమిటీ తన నివేదికలో కోరింది. ‘ఏఐతో అభివృద్ధి చేసినట్టు తెలిపే సమాచారంతో వీడియోలు, చిత్రాలు, ఇతర అంశాలను ప్రజలు సులభంగా గుర్తించగలుగుతారు. అంతేకాకుండా నకిలీ వార్తలను వ్యాప్తి చేసిన బాధ్యులను సులభంగా పట్టుకోవచ్చు’ అని కమిటీ తెలిపింది.

### మీడియాకు విన్నపం

నకిలీ వార్తలను కట్టడి చేసేందుకు బలమైన అంతర్గత రక్షణ చర్యలను చేపట్టాలని మీడియా సంస్థలను కూడా పార్లమెంటరీ కమిటీ కోరింది. సమాచారం నిజమేనా కాదా అన్నది తెలుసుకునే కఠిన తనిఖీ వ్యవస్థ, వార్తా ప్రసారంలో నాణ్యత, కచ్చితత్వం ప్రమాణాలను కాపాడే అంబుడ్స్‌మన్ ను నియమించాలని సూచించింది. మోసపూరిత కంటెంట్ సులభంగా వైరల్ అయ్యే యుగంలో ప్రజల విశ్వాసాన్ని కొనసాగించడానికి ఇలాంటి చర్యలు చాలా అవసరమని అభిప్రాయపడింది. డీప్‌ఫేక్ సంబంధిత సవాళ్లను ఎదుర్కోవడానికి ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. నకిలీ ప్రసంగాలను అడ్డుకోగలబీ డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలను గుర్తించగల సాధనాలను అభివృద్ధి చేయడానికి రెండు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది.

### నమ్మదగినవిగా మారతాయి

కంటెంట్ అభివృద్ధి విషయానికొస్తే ప్రతిపాదిత నిబంధనలు.. క్రియేటర్లను అడ్డుకునే ప్రయత్నం ఎంత మాత్రమూ కాదనీ, వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నది నిపుణుల మాట. క్రియేటర్లు చేయాల్సిందల్లా తమ వీడియోలు, చిత్రాలను ఏఐతో రూపొందించినట్టు వీక్షకులకు కనిపించేలా వెల్లడించాలి. ఏఐతో రూపొందిన కంటెంట్‌తో నకిలీ వార్తలను వ్యాప్తి చేసే, పెట్టుబడి పెట్టే సృష్టికర్తలు, కంపెనీలను అడ్డుకోవడమే ఈ నిబంధనల లక్ష్యం. ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందితే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అందరికీ మరింత పారదర్శకంగా, నమ్మదగినవిగా మారతాయి.

### 10 కోట్లకు పైగా చానళ్లు

భారత్‌లో 10 కోట్లకు పైచిలుకు యూట్యూబ్ చానళ్లు ఉన్నట్టు సమాచారం. అయితే ఇందులో 7 లక్షల మంది క్రియేటర్లు మాత్రమే ఆదాయార్జన చేస్తున్నారు. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్.. ఈ సామాజిక మాధ్యమాలను వేదికలుగా చేసుకుని కోట్లాది మంది కంటెంట్ క్రియేటర్లు ఉన్నారు. రోజూ కోట్లాది వీడియోలు, చిత్రాలు పోస్ట్ చేస్తుంటారు. ఇంతటి విశాలమైన సామాజిక మాధ్యమాల ప్రపంచంలో తప్పుడు సమాచారం కట్టడి ఆషామాషీ వ్యవహారం కాదు. కానీ పార్లమెంటరీ కమిటీ నిబంధనలు కఠినంగా అమలైతే కొంతైనా మార్పు రావడం ఖాయం అన్నది నిపుణుల మాట. భారత్‌లో కట్టడి చేస్తాం సరే.. అంతర్జాతీయంగా వచ్చి పడే కంటెంట్‌ను ఎలా నియంత్రిస్తారన్నది ముందున్న సవాల్. సాధారణంగా సినిమా ప్రారంభంలో ‘చిత్ర నిర్మాణంలో జంతువులకు, పక్షులకు ఎలాంటి హానీ చేయలేదని, గ్రాఫిక్స్ ఉపయోగించాం’ అని ఓ ప్రకటన ఇస్తారు. అదే తరహాలో ఇప్పుడు.. కంటెంట్ ఏఐతో సృష్టించినట్టు వెల్లడించాల్సి ఉంటుంది. ఏఐతో కంటెంట్ సృష్టించినట్టుగా వెల్లడించాలన్న తప్పనిసరి నిబంధన చైనాలో ఉంది. యూరోపియన్ యూనియన్ గతేడాది ఏఐ యాక్ట్‌ను అందుబాటులోకి తెచ్చి దశలవారీగా అమలు చేస్తోంది.



## బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి అందాల మాయ

గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని ‘ఇచట వాహనములు నిలుపరాదు’ అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత ‘ఖిలాడి’, ‘హిట్ 2’, ‘గుంటూరు కారం’ వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల



కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



# ‘స్పైడర్’ ఫెయిల్..

## ఎప్పుడూ లేనంత బాధ అనుభవించా



ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీగా ఉన్న రకుల్ ప్రీత్‌సింగ్ ఒకప్పుడు మన టాలీవుడ్ స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. మన హీరోల్లో ఉండే ప్రత్యేకతలను వెల్లడించారు. తనకు గుర్తింపు రావడానికి తెలుగు సినిమానే కారణమన్నారు. అలాగే తన కెరీర్‌లో ‘స్పైడర్’ ఊహించని అనుభవాన్ని ఇచ్చిందన్నారు. “నేను టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించాను. వరుసగా 8,9 హిట్స్ వచ్చాయి. కానీ, ‘స్పైడర్’ ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. అంచనాలు తారుమారైనప్పుడు ఎంత బాధ ఉంటుందో ఆ సినిమాతో అనుభవించాను. దాన్ని ఒక పాఠంగా భావించాను” అని రకుల్ తెలిపారు. అప్పటి నుంచి స్క్రిప్ట్ ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మన హీరోల గురించి రకుల్ ఏమన్నారంటే..

“ఎన్టీఆర్: సహజ నటుడు. మంచి డ్యాన్సర్. ఆయనకు రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎంత కష్టమైన స్టెప్ అయినా క్షణాల్లో నేర్చుకుంటారు. అల్లు అర్జున్: బన్నీ ఎప్పుడూ తెలుగు ఇండస్ట్రీని ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని ఆలోచిస్తూ ఉంటారు. టీమ్ వర్క్‌ను ప్రోత్సహిస్తారు. అది చాలా గొప్ప లక్షణం.

రామ్ చరణ్: ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం. సెట్‌లో సరదాగా ఉంటారు. పెద్ద స్టార్ అయినప్పటికీ అందరితో సరదాగా ఉంటారు. మహేశ్ బాబు: మహేశ్ కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. పిల్లలతో ఆయన వ్యవహరించే తీరే ఆయనేంటనేది చెబుతుంది. మనసున్న మనిషి. ఫ్యామిలీని, కెరీర్‌ను రెండింటినీ చక్కగా బ్యాలెన్స్ చేస్తారు” అని రకుల్ పంచుకుంది. ఈ హీరోలందరితో రకుల్ నటించిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్‌తో కలిసి ‘నాన్నకు ప్రేమతో’లో కనిపించారు. అల్లు అర్జున్ సరసన ‘సరైనోడు’తో మెప్పించారు. రామ్ చరణ్ సరసన ‘ధృవ’, మాహేశ్ బాబుతో ‘స్పైడర్’లో నటించారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .